# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

3.9.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 82 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# వైఎస్ కలలుకన్న ప్రాణహిత పూర్తి చేస్తాం

## ఉచిత విద్యుత్ అంటే.. ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే

ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి ■ ఆయన బాటలోనే ముందుకు..

- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందజేత



రైతులకు వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పని చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారని తెలిపారు. ఉచిత విద్యుత్‌పైన తొలి సంతకం చేయడంతో పాటు రైతుల విద్యుత్ బకాయిలను, వారిపైన పెట్టిన కేసులను ఆయన రద్దు చేశారని గుర్తు చేశారు. ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుందని పేర్కొన్నారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తు లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

మిగతా 2 లో

# కవిత సస్పెన్షన్

## బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం

- హరీష్, సంతోష్‌పై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన

03



## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

- అనుచరులతో చర్చిస్తున్న కవిత
- నేడు మీడియా ముందుకు వచ్చే అవకాశం

03

### ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా

## సీబీఐకి నో

- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

02



### ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా

## సీబీఐ విచారణ

- కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ

02



## తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

- రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

02



# ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

- ఆందోళన వాయిదా వేసుకున్న ఉద్యోగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2: సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

# వారం రోజుల్లో యూరియా

- రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతుల కు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా

మిగతా 2 లో



## జీపీవోలకు గుడ్‌న్యూస్

- 5న 5వేలమందికి నియామకపు పత్రాలు
- సీఎం చేతుల మీదుగా పంపిణీ
- సీఎస్ కే రామకృష్ణరావు

02



## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

02

## కాళేశ్వరం కూలింది.. బీఆర్ఎస్ కుప్పకూలింది

- బీజేపీ ఎంపీ లక్ష్మణ్

## బీసీ బిల్లుకు అడుగడుగునా బీజేపీ అడ్డంకులు

- రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక
- వైఎస్ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ నివాళి

03



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వామన్‌రావు దంపతుల హత్య

**దర్యాప్తు చేపట్టిన సీబీఐ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన న్యాయవాదులు గట్టు వామన్‌రావు, నాగమణి దంపతుల హత్య కేసులో దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 120బీ, 341, 302, 34 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితులుగా వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్ పేర్లను చేర్చింది. 2021, ఫిబ్రవరి 17న పెద్దపల్లి సమీపంలో వామనరావు దంపతులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నమోదైన కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ వామన్‌రావు తండ్రి గట్టు- కిషన్‌రావు సుప్రీం కోర్టులో పిషన్ దాఖలు చేశారు. గత నెల 12న పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసును సీబీఐకి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీబీఐ కేసు నమోదుచేసింది. ఈ హత్య కేసులో కిషన్ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. అయితే ఈ కేసు దర్యాప్తును చేపట్టి తుది నివేదిక దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 12న ఆదేశించింది. దీంతో ఇప్పటికే రామగిరి పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను అదే సెక్షన్ల కింద మంథని మండలం గుంజపడుగుకు చెందిన వెల్ది వసంతరావు, కుంట శ్రీనివాస్, అక్కపాక కుమార్‌లపై రీరిజిష్టర్ చేసి విచారణ చేపడుతున్నాం' అని సీబీఐ పేర్కొంది. కేసు దర్యాప్తు అధికారిగా ఇన్స్‌పెక్టర్ విపిన్ గహలోత్ వ్యవహరించనున్నారు.

# ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

**తెలంగాణ ప్రభుత్వం సిఫారసు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు- ఎన్‌డీఎస్‌ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సీబీఐకి నో

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**




**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావుపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

# వారం రోజుల్లో యూరియా



మొదటి పేజీ తరువాయి

సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# జీపీవోలకు గుడ్‌న్యూస్

**5న నియామకపు పత్రాలు.. సీఎం చేతుల మీదుగా పంపిణీ**



సీఎస్ కే రామకృష్ణరావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్‌లోని హైటెక్స్‌లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఎండిని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్‌ను ఆదేశించారు. టెలికా÷-ఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

**రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కాంగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

# ఉచిత విద్యుత్ అంటే.. ఆరోగ్యశ్రీ అన్నా.. వైఎస్సే






మొదటి పేజీ తరువాయి

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 3 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం
- హరీష్, సంతోష్‌పై విమర్శలతో పార్టీ సీరియస్
- అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా?

### అనుచరులతో చర్చిస్తున్న కవిత

### నేడు మీడియా ముందుకు?

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితను సస్పెంచ్ చేయడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు, పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసే యోచనలో మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నారని అనుయాయులు అంటున్నారు. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధిష్టానం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరులతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయక ముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ ప్రకటన రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచనున్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియా సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

### కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం

### కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం

### బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత

హైదరాబాద్, సెప్టెంబర్ 2: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ- చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు-దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. కార్యకర్తల నిర్ణయం మేరకే కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు-ంబాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభివర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ మాటలకు కవిత లొంగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం కూలింది.. బీఆర్ఎస్ కుప్పకూలింది

### మూడు పిల్లర్లు కూలితే.. ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు

### సీబీఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి

### బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పు కొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు-న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బీసీ బిల్లుకు అడుగడుగునా బీజేపీ అడ్డంకులు

### రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

### వైఎస్ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ నివాళి



హైదరాబాద్, సెప్టెంబర్ 2 : గవర్నర్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బీజేపీ ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్‌లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి మహేష్ కుమార్ గౌడ్ సహా మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు నివాళులు అర్పించారు. టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... 'రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని వైస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

### మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..




## సంపాదకీయం



# షాంఘై సదస్సులో దౌత్య విజయం!

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్నీ ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

- ఏ విషయంలోనూ డెడ్‌లైన్స్ పనిచేయవు
- కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 :** పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని, గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.



# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

## పరోక్షంగా అమెరికాసుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

## సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2:** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమికాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# లండన్ వినాయక నిమజ్జనంలో విషాదం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి



**హైదరాబాద్, సెప్టెంబర్ 2 :** లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# కొండల్ మెడికల్ కాలేజీకి ఎన్ఎంసి అనుమతులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీకి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసి) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ఎంబిబిఎస్ సీట్లతో కాలేజీకి అనుమతులు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది నుంచే కొడంగల్ కాలేజీలో ఎంబిబిఎస్ అడ్మిషన్ల పక్రియ ప్రారంభం కానున్నది. కొడంగల్ మెడికల్ కాలేజీకి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్య విద్య అధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు. జిఒ.33ను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. స్థానికత విషయంలో సమస్య తీరడంతో ఒకటి రెండు రోజుల్లో మొదటి విడత మెడికల్ కౌన్సిలింగ్ ప్రారంభం కానున్నది. ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటు-లో 4100కుపైగా ఎంబిబిఎస్ సీట్లు- ఉండనున్నాయి.

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

- వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం
- సుమారు 1400మందికి పైగా మృత్యువాత

**కాబూల్,సెప్టెంబర్ 2:** ఆఫ్ఘానిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘానిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి



ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు-ముడుతున్నాయి. మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 సెప్టెంబర్ 2025
కరీంనగర్




# ప్రవక్తబాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

- ఆయన జీవితం అనుసరణీయం
- 19, 20, 21న కరీంనగర్‌లో ఎక్స్‌పో
- జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్

**నేటి సాక్షి, కరీంనగర్:** మహమ్మద్ ప్రవక్త బాటలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సూహైబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో మంగళవారం ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జల్సా సిరతున్నబి ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోహైబ్ అహ్మద్ ఖాన్, మంకమ్మ తోట ఏరియా అధ్యక్షుడు మహమ్మద్ ఖైరుద్దీన్ హాజరై మాట్లాడారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. ఈ నెల 19, 20, 21తేదీలలో నగరంలోని సర్కస్ గ్రౌండ్‌లో ప్రవక్త జన్మదిన మాస ఉత్సవాలకు సంబంధించి ఎక్స్ పో- 2025ను నిర్వహిస్తున్నట్లు, ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షుడితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సులో పీఆర్వో మహమ్మద్ రఫీ ఖిరాత్ కలాం చదువగా, దాదాపు 200మంది పైచిలుకు ఎంఐఎం నాయకులు, మాజీ కార్పొరేటర్లు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర కమిటీ నాయకులు బర్కత్ అలీ, అతిఫ్ ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలీబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, నాయకులు అన్నేమల్ల సురేశ్, సాజిద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారొద్దీన్, తాజుద్దీన్, అబ్దుల్లా అసిమ్, కాజమ్ అలీఖాన్, అన్వర్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్ మాజిద్, రజాక్, షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్,షకిలోద్దీన్, ఇలియాజ్ ఫైజాన్, షెహరాజ్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.






# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

- పటిష్ట ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ దృష్టి
- జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో క్షేత్రస్థాయిలో పరిశీలన



**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో గణేష్ నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు కచ్చితంగా ఉండాలని, రద్దీ నియంత్రణ, భద్రత, మౌలిక వసతుల కల్పనపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నిమజ్జన ప్రదేశాల పరిశీలన

మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ కలిసి జగిత్యాల చింతకుంట చెరువు, కోరుట్ల అంబేద్కర్ కాలనీ వాగు, మెట్ పల్లి వట్టి వాగులను సందర్శించారు. ప్రతి ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి లోపాలను గమనించారు. ఎక్కడ లోటుపాట్లు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, విగ్రహాల నిమజ్జనం ఎటువంటి ఆటంకం లేకుండా జరగేలా చూడాలని ఆదేశించారు.

## భక్తుల సౌకర్యమే ప్రధానం

నిమజ్జనం కోసం వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లు, తెప్పలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నిమజ్జనం ఎక్కువగా జరిగే సమయాల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ పెంచాలని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ భద్రతకు ఎలాంటి రాజీ ఉండరాదని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు.

## లైటింగ్, నీరు, శానిటేషన్ తప్పనిసరి

భక్తులకు మౌలిక వసతులు అందుబాటులో ఉండాలన్న దృష్ట్యా నిమజ్జనం ప్రదేశాల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయంలో నిమజ్జనం జరిగే సందర్భాల్లో ఈ లైటింగ్ అత్యవసరమని గుర్తుచేశారు. మంచినీటి సరఫరా, శానిటేషన్ ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు.

## అన్ని శాఖల సమన్వయం అవసరం

మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తే మాత్రమే నిమజ్జనం ప్రశాంతంగా పూర్తవుతుందని కలెక్టర్, ఎస్పీ అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ వైర్లు అడ్డు తగిలి ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు చెరువుల్లో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించగల విధంగా ఉండాలని ఆదేశించారు.

## రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి

నిమజ్జనం సజావుగా సాగేందుకు ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. విగ్రహాల తరలింపు మార్గాల్లో రహదారి మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎత్తైన విగ్రహాల తరలింపులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను ముందుగానే సరిచేయాలని చెప్పారు.

## భద్రతా చర్యలపై కఠిన ఆదేశాలు

నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి, రద్దీని నియంత్రించేలా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. చెరువుల్లో నీటి మట్టం ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలని, పోలీసు సిబ్బంది నిమజ్జన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## ప్రజల్లో నమ్మకం కలిగేలా చర్యలు

నిమజ్జనం సమయంలో ప్రజల్లో నమ్మకం కలిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని, అధికారులందరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జనం ప్రతి భక్తుని కోసం ఒక ఆధ్యాత్మిక ఉత్సవం అని, ప్రశాంత వాతావరణంలో పూర్తవ్వడం అందరి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, మెట్ పల్లి డిఎస్పీ రాములు,రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.








# మా సంస్థపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు

## ఏపీ, ముంబాయి హైకోర్టుల్లో కేసులు ఫైల్ స్వీకరించలేదు

## జగిత్యాల పోలీసుల క్లిన్‌చిట్

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పక్షాన నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్న తమ సంస్థపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తీవ్రంగా స్పందించారు. మంగళవారం జగిత్యాలలో సంస్థ సభ్యులతో కలిసి ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది సభ్యులతో రెండు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు, బాధితుల న్యాయం కోసం పోరాటాలు చేస్తున్నామని, ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అసూయతో కోర్టులకు, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేసినా ఎక్కడా వాటికి ప్రాధాన్యం లభించలేదని చెప్పారు.

## కోర్టులూ, పోలీసులూ క్లియర్ చేశారు

మా సంస్థపై ఏపీ, ముంబాయి హైకోర్టులకు వెళ్లినా కేసు ఫైల్‌ను కోర్టులు స్వీకరించలేదని గంగారం స్పష్టం చేశారు. అలాగే గత తొమ్మిది నెలలుగా వస్తున్న ఆరోపణలపై జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లోతుగా విచారించి, అన్ని లీగల్ డాక్యుమెంట్లు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని క్లిన్‌చిట్ ఇచ్చారని గుర్తుచేశారు.

## ట్రస్ట్ ఆక్ట్ పరిధిలో సేవా సంస్థలు రావు

సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావని ముంబాయి హైకోర్టు వ్యాఖ్యానించిందని గంగారం వెల్లడించారు. మా సంస్థకు చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఉన్నాయని, వాటి ప్రామాణికతను ఎవరూ శంకించకూడదని హెచ్చరించారు.

## ప్రజల ఆదరణే మా బలం

'మేము ప్రజల మధ్య ఉండి, సేవా కార్యక్రమాలు చేస్తూనే బాధితుల పక్షాన నిలబడతాం. కానీ కళ్ళు ఉండి చూడలేని వారు, అసూయతో కొందరు ఆరోపణలు చేస్తే అది వారి వివేకానికే వదిలేస్తున్నామ'ని ఆయన స్పష్టం చేశారు. మాపై దుష్ప్రచారం చేస్తున్న వారి స్వంత సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు నడుస్తోందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా సంస్థపై ఎవరైనా నిరాధార వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా సమాధానం ఇస్తామని గంగారం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి సంగెపు ముత్తు, పట్టణ అధ్యక్షులు దేవ్‌సింగ్ రాథోడ్, మాజీ కోర్టు స్టేట్ కన్వీనర్ పాదం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రజని నియామకం



**నేటి సాక్షి, జగిత్యాల(రాధారపు నర్సయ్య):** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన విద్యావేత్త దాసరి రజని నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మంగళవారం విడుదల చేశారు. రజని మాట్లాడుతూ %-% 'నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి, ముఖ్యంగా మహిళల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తాను. అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడానికి ప్రయత్నిస్తాన'ని తెలిపారు.

## అభినందనలు వెల్లువెత్తిన వేళ

రజని నియామకంపై పలువురు నేతలు, సంఘ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజం, వేముల పోచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లికార్జున్, వీరన్న, బొంధుకురి శ్రీనివాస్, బశెట్టి దుబ్బరాజం తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ రజనిని ఘనంగా సన్మానించారు. రజని నియామకం బీసీ సంక్షేమ ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని తెస్తుందని పలువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# చిన్నాపూర్‌లో కుంకుమ పూజలు

**నేటి సాక్షి, బుగ్గారం:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో కేపీ రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద మహిళలు కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు ఒకేరకమైన చీరలు ధరించి అత్యంత భక్తి శ్రద్ధాలతో గణపతికి 6వ రోజు మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్లు హాజరై గణపతికి ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు పొలాస మదన్ గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వదించగా, వారిని స్థానిక నాయకులు గట్టు గంగారం, బుర్ర రమేష్, కోరేపు నర్సయ్య, దమ్మ లక్ష్మణ్, గడ్డం నారాయణ సన్మానించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.



# 'ఆడబిడ్డ'కు..అవమానం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** తెలంగాణ బతుకమ్మ..'ఆడబిడ్డ'గా వెలుగొందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తీవ్ర అవమానం ఎదురైంది. ఆమె ఫోటోలున్న ఫ్లెక్సీలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల-మెట్ పల్లిలలో తొలగించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిన్న మొన్నటి వరకు గోడలపై పెట్టుకున్న ఫ్లెక్సీలను నిర్దాక్షిణ్యంగా తొలగించి బయట పారేశారు. జగిత్యాల జిల్లాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ఫోటోలను కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు తొలగించారు. పార్టీ నుండి వచ్చిన సమాచారం ప్రకారం, ఈ చర్య బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక నాయకుల ఆదేశానుసారం తీసుకోవడం జరిగిందని పేర్కొంటున్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో, పార్టీ కార్యాలయాల్లో అమర్చిన ఎమ్మెల్సీ కవిత ఫోటోలున్న ఫ్లెక్సీలను స్థానిక నాయకులు అన్ని ప్రదేశాల నుంచి సేకరించి తొలగించారు. ప్రజలపై ఈ చర్య ప్రభావాన్ని కలిగించేలా, పూర్తి స్థాయి జాగ్రత్తతో మరియు చర్చనీయాంశంగా అమలు చేశారు. పార్టీ వర్గాలు ఈ మార్పును చట్టబద్ధంగా, సరైన విధానంలో చేశారని స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటన స్థానిక రాజకీయ వాతావరణంలో కొత్త తరహా చర్చలకు దారితీస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# స్వామి వివేకానంద మినీ స్టేడియంలో 'వన మహోత్సవం'

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** వన మహోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా అటవీ శాఖ, యువజన మరియు క్రీడల శాఖల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి మాదాసు రవి ప్రసాద్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ ప్రారంభించారు. జగిత్యాల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. వనసంపద పరిరక్షణ, పర్యావరణ హిత కార్యక్రమాల కోసం ఈ ప్రయత్నం ఉపయోగకరమని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వన మహోత్సవాన్ని స్వామి వివేకానంద మినీ స్టేడియంతో పాటు కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్ మినీ స్టేడియంలలో కూడా చెట్లు నాటే కార్యక్రమాలతో జరుపుతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మరావు, మహేష్, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ నవీన్, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఐక్యతే మన బలం

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ హామీ

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** 'టిడబ్ల్యూజెఎఫ్' యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన ఎండి ఇమ్రాన్ ను..నూతనంగా కోరుట్లలో ఆవిర్భవించిన 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'తరపున ఆహ్వానించి గౌరవంగా సత్కరించుకుంది. సభ్యులకు ఏ సమస్య వచ్చినా తానే అండగా ఉంటానని అధ్యక్షుడు ఇమ్రాన్ హామీ ఇచ్చారు. మంగళవారం రాత్రి 'ఫ్రెండ్లీ ప్రెస్‌క్లబ్'లో సభ్యులతో మాట్లాడిన ఆయన'సామాజిక సమస్యలను కేవలం వార్తలుగా మలచడం కాదు, ప్రజల సమస్యలకు పరిష్కారం దొరికేలా ప్రభుత్వానికి వారధిగా నిలవాల్సిన అవసరముందన్నారు. మనందరం ఐక్యంగా ఉంటేనే మీడియా శక్తి మరింత పెరుగుతుంద'ని పిలుపునిచ్చారు.




## 'ప్రెస్ క్లబ్' ప్రాధాన్యం

జిల్లా స్థాయిలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఓ వేదికగా మాత్రమే కాకుండా, సమస్యల పరిష్కారానికి ఆశ్రయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒకరి సమస్య అందరికీ సమస్య అన్న భావనతో వ్యవహరిస్తేనే జర్నలిస్టు వర్గం గౌరవం కాపాడబడుతుందని గుర్తు చేశారు.

## యూనియన్ ఐక్యతే పాత్రికేయులకు రక్షణ

జర్నలిస్టు యూనియన్ల చరిత్రలో ఎప్పుడైనా నిరూపితమైన విషయం ఒక్కటే.. ఐక్యత. వేతనాలు, భద్రత, పత్రికా స్వేచ్ఛ, వృత్తి గౌరవం వంటి అంశాల్లో కలిసికట్టుగా పోరాడినప్పుడే జర్నలిస్టులకు న్యాయం దక్కిందని ఇమ్రాన్ గుర్తుచేశారు. వీలైనంత వరకు విభేదాలు రాకుండా కలిసికట్టుగా ఉండాలని.. అనివార్యంగా అలాంటి పరిస్థితులు ఎదురైతే వాటిని పక్కన పెట్టి ఒకే గళంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

## ప్రజల గళమే మీడియా

ప్రజల సమస్యలను ప్రతిబింబించడం మీడియా వృత్తి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 'పల్లె రైతు సమస్య నుంచి పట్టణ అభివృద్ధి లోపాల వరకు.. మీడియా చూపించిన ప్రతీ అంశం సమాజాన్ని కదిలించి ప్రభుత్వాన్ని కదిలించగలద'ని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు కోటగిరి దశరథం,రాగం రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సంజీవ్ రావు, జిల్లా కార్యదర్శి రవిందర్ రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ ముబీన్, ఫ్రెండ్లీ ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య, గౌరవాధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, మహ్మద్ జాకీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

- కోరుట్లలో డెంగ్యూపై అవగాహన
- డాక్టర్ రేగొండ రాజేష్ సూచనలు

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** వర్షాకాలం ప్రారంభమైన ఈ సమయంలో డెంగ్యూ జ్వరాలు నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కోరుట్ల విజయ హాస్పిటల్‌లో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ ప్రియాంక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు చేతులమీదుగా కరపత్రాన్ని ఆవిష్కరించి కార్యక్రమానికి ప్రారంభం కల్పించారు.



## ప్రజలకు 'డెంగ్యూ జ్వరం'పై భయపడొద్దు


డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, 'ప్రజలు డెంగ్యూకు భయపడకూడదు, కానీ సరైన జాగ్రత్తలు తప్పక పాటించాలి. ముఖ్యంగా జ్వరం, తలనొప్పి, ముక్కునొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలను గుర్తించాలి. ఇలాంటివి తేలిన వెంటనే సమయానికి వైద్య సేవలు తీసుకోవాలి. అలాగే దోమలు, నీటి నిల్వలు నివారించి వ్యాధి వ్యాప్తిని తగ్గించాల'ని అన్నారు. వీటి ద్వారా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల, ముఖ్యంగా డెంగ్యూకి గురికాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని డాక్టర్ రాజేష్ పునరుద్ధరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రేగొండ ప్రియాంక, రేగొండ శిరీష్, డాక్టర్ అనుపరావ్, కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు కొంతం రాజం, మాజీ కౌన్సిలర్లు ఆడేపు మధు, నాగభూషణం, బద్ది మురళి, ఏ ఆర్ అక్బర్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లంబోదరుడి సన్నిధిలో ఘనంగా అన్నదానం

- 'అభయాంజనేయాలయం'తో పాటు మరో 4 వినాయక మండపాలను సందర్శించిన మాడవేణి
- యువజన సంఘాలు, భక్తులు



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణంలోని 22 వార్డు రాంనగర్ లో కొలువైన వినాయకుడి మండపాల్లో 'లంబోదరుడి' సన్నిధిలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్ని కార్యక్రమాల్లో పటేల్స్ యూత్, యంగ్ టైగర్స్, శక్తి సేన, ఖడ్గం సేన వంటి యువతా సంఘాలు భాగస్వామ్యంగా పాల్గొని భక్తుల కోసం ఉచిత ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బిజెపి మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఈ సందర్భంగా అభయాంజనేయాలయాన్ని సందర్శించి, తర్వాత మరొక నాలుగు వినాయక మండపాలను కూడా పర్యటించి ప్రసాద వితరణలో పాల్గొన్నారు. భక్తులు ఉల్లాసంగా ప్రసాదాన్ని స్వీకరించి, సమాజంలో సామరస్య భావం, సేవా దృక్పథం మరింత పెంపొందిన ఘట్టంగా కార్యక్రమం నిలిచింది. వంట, వితరణలో ప్రతి యువతా సభ్యుడు జాగ్రత్తగా వ్యవహరించగా, కార్యక్రమం సులభంగా, సజావుగా నడిచింది. భక్తులు ఆనందంతో నిండిపోయారు, సేవా భావనలో పాల్గొన్న యువత సంతృప్తి పొందింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘానికి వంట సామగ్రి అందజేత

**నేటి సాక్షి, కరీంనగర్:** 27వ డివిజన్(కొత్త డివిజన్32)కు చెందిన అంబేద్కర్‌యువజన సంఘానికి వంట సామగ్రిని మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్‌సమి మంగళవారం అందజేశారు. తమ సంఘ కార్యక్రమాలకు వంట సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్నామని అబ్బాస్ సమి దృష్టికి యువజన సంఘం నాయకులు తేగా, ఆయన వెంటనే స్పందించారు. సంఘానికి కావాల్సిన కొత్త వంట సామగ్రిని అందజేశారు. సంఘానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, తమకు తోచిన సహకారం అందజేస్తామని ఈ సందర్భంగా అబ్బాస్‌సమి పేర్కొన్నారు. వంట సామగ్రి అందజేసిన అబ్బాస్‌సమికి అంబేద్కర్‌యు-వసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజమ్‌అలీ ఖాన్, అజర్‌దబీర్, నసీరుద్దీన్, రఫీఖుద్దీన్(బాబా), తాజుద్దీన్, అబ్బు, సాదిఖ్, రియాన్, అంబేద్కర్‌సంఘం సభ్యులు, శివరాజ్, ప్రసాద్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...
బుధవారం 3 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# టీ20లకు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్



ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ఆస్ట్రేలియా వచ్చే ఏడాది టెస్ట్ క్రికెట్ లో బిజీ షెడ్యూల్ ను కలిగి ఉంది. ఇందులో బంగ్లాదేశ్ తో టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, న్యూజిలాండ్ తో 4 మ్యాచ్ ల సిరీస్ ఉన్నాయి. ఆస్ట్రేలియా జనవరి 2027 లో భారత్ లో 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది, ఇది ICC ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ పరంగా చాలా కీలకం. తరువాత, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వేలలో ODI ప్రపంచ కప్ 2027 నిర్వహిస్తున్నారు. ఇందులో ఆస్ట్రేలియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతుంది. టెస్ట్, వన్డేలకు అధిక ప్రాధాన్యతనిస్తూ స్టార్క్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "భారత క్రికెట్ జట్టుతో టెస్ట్ సిరీస్, యాషెస్, తరువాత 2027 ODI ప్రపంచ కప్. ఈ టోర్నమెంట్లలో నన్ను నేను ఫిట్ గా ఉంచుకోవడానికి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ఇది సరైన నిర్ణయం అని నేను భావిస్తున్నాను. 2026 లో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం కొత్త బౌలింగ్ విభాగం సిద్ధం కావడానికి తగినంత సమయం ఇస్తుందని' పేర్కొన్నాడు. కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌కు మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ టెస్ట్ టూర్, యాషెస్ సిరీస్, 2027 ODI ప్రపంచ కప్ లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు 35 ఏళ్ల స్టార్క్ తెలిపాడు. అతను జూన్, 2024 లో భారత్ తో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ టెస్ట్ క్రికెట్ నా మొదటి ప్రాధాన్యత. నేను ఆస్ట్రేలియా తరపున ఆడిన ప్రతి టీ20 మ్యాచ్ లో ప్రతి నిమిషాన్ని ఆనందించాను. 2021 ప్రపంచ కప్ లో ఆసీస్ టైటిల్ గెలిచింది. మా జట్టు అద్భుతంగా ఉంది. ఆ సమయాన్ని మేం ఆస్వాదించాం. చాలా సరదాగా గడిపాం" అని తెలిపాడు.

## ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..

సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో అఫ్గానిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.

# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు

## ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

మిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది.2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్, తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు.కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు" అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు.జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక



కీలకమైన వాక్యాన్ని జోడించారు. "ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు." అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే,



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు. పఠాన్ 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి, 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కూడా గెలుచుకున్నారు. కానీ, 2009 తర్వాత అతని కెరీర్ క్రమంగా క్షీణించి, 2020లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ పాత వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో మళ్ళీ చర్చ మొదలైంది. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇర్ఫాన్ పఠాన్ 29 టెస్టులు, 120 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007 టీ20 ప్రపంచ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత భారత టీ20 జట్టులో అతనికి పెద్దగా అవకాశం రాలేదు.

## టీమ్ఇండియా స్పాన్సర్ బిడ్డింగ్ రూల్స్



బీసీసీఐ జెర్సీ స్పాన్సర్‌గా ఫాంటసీ గేమింగ్ డ్రీమ్ 11 ఇటీవల తప్పుకోవడంతో, ప్రస్తుతం కొత్త స్పాన్సర్‌ను వెతుక్కునే పనిలో పడింది. ఈ నేపథ్యంలో నేమంగళవారం స్పాన్సర్ షిప్ కోసం బిడ్డింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. అలాగే ఇందుకోసం కొన్ని మార్గదర్శకాలను జారీ చేస్తూ, ఆసక్తి ఉన్న కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన చేసింది. పైన పేర్కొన్న నిబంధనలు, షరతులకు ఆయా కంపెనీలు లోబడి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. అలాగే కంపెనీలు తమ దరఖాస్తులను సమర్పించడానికి సెప్టెంబర్ 16 వరకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొంది కాగా, 2023లో డ్రీమ్ 11 టీమ్ఇటండియా జెర్సీ స్పాన్సర్‌గా హక్కులు దక్కించుకుంది. దాదాపు రూ.350 కోట్ల ఒప్పందంతో 2026 మార్చి వరకు స్పాన్సర్?గా కొనసాగేందుకు అగ్రిమెంట్ కుదిరింది. కానీ, రీసెంట్?గా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2025 ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్? చట్టం కారణంగా డ్రీమ్ 11 అగ్రిమెంట్ నుంచి తప్పుకుంది. అయితే లీగల్ కారణాల వల్లే తప్పుకున్నందున బీసీసీఐ కూడా డ్రీమ్ 11కు ఎలాంటి జరిమానా విధించలేదని తెలిసింది.ఇక తాజాగా డ్రీమ్ 11 తప్పుకోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు పెద్ద పెద్ద కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్‌టెక్ సంస్థలు తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ రేసులోకి వచ్చే అవకాశం ఉంది. వీటితోపాటు అదానీ గ్రూప్‌లు కూడా బిడ్డింగ్??లో పాల్గొనే ఛాన్స్ ఉంది. అలాగే అదానీ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్?ల్లో పెట్టుబడులు పెట్టాయి. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా తమ బ్రాండ్? పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.అయితే ఈ బిడ్డింగ్ ప్రాసెస్? జరగానికి కాస్త టైమ్ పడుతుంది. దీంతో 2025 ఆసియ్ కప్?లో టీమ్ఇండియా స్పాన్సర్?షిప్ లేకుండానే బరిలోకి దిగుతుంది. ఈ టోర్నీ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టోర్నీ కోసమే తాత్కాలిక స్పాన్సర్ వచ్చే అవకాశం లేకపోలేదు.

## గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు



టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. ఆసియా కప్‌లో విజేతగా నిలిస్తే ఎలాంటి మార్పులు లేకుండా ఆ జట్టునే టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధం చేయనున్నారు. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి నిష్క్రమిస్తున్నారు. ముందుగా రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోగా.. రోహిత్, కోహ్లీ వారం వ్యవధిలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.

## చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్?లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్?లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్?ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లను అధిగమించాడు. 126 మ్యాచ్?ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్?లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అరుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. సెదికుల్లా ఆతల్ (54 పరుగులు), ఇబ్రహీం జర్దాన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. అజ్మతుల్లా (20), కరిమ్ జనద్ (23) నాటౌట్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 189 ఛేదనలో దిగిన యూఏఈ, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 150 పరుగులకు పరిమితం అయ్యింది. దీంతో 38 పరుగుల తేడాతో అఫ్గాన్ మ్యాచ్‌లో విజయం సాధించింది.

## రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం


ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై-సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు.టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే.ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %u%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు.ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.



# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు

## అన్న చిరుతో సహా సినీ ప్రముఖులు విషెష్

పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫొటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతి కృష్ణ అభినందించారు. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారు.. మీ నిస్వార్థ స్వభావాన్ని ప్రత్యక్షంగా చూస్తూ పెరిగినందుకు నేను నిజంగా అదృష్టవంతుడిని. మీ ప్రయాణం నాకే కాదు..లక్షల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. మీరు మరింత ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నా అంటూ రామ్ చరణ్ శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే మై డియర్ ఫ్రెండ్ పవన్ కల్యాణ్. మీరు చేసే ప్రతి పని మీకు ఆనందాన్ని, విజయాన్ని ఇవ్వాలని వెంకటేశ్ అన్నారు.





# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# ఇక సర్దేసినట్టేనా?



బుట్ట బొమ్మ పూజా హెగ్డేకి బ్యాడ్ టైం నడు-స్తూనే ఉంది. ముఖ్యంగా అమ్మడు చేస్తున్న ఏ అటెంప్ట్ కూడా వర్క్ అవుట్ అవ్వట్లేదు. సౌత్ లో మొన్నటిదాకా టాప్ హీరోయిన్‌గా ఫాం కొనసాగించిన ఈ అమ్మడు ఇప్పుడు ఇక్కడ అవకాశాలు లేక కెరీర్ లో వెనకపడి ఉంది. సౌత్ లో ముఖ్యంగా తెలుగులో పూజా బేబ్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. అయినా కూడా ఇక్కడ పెద్దగా అవకాశాలు రావట్లేదు. దానికి రీజన్స్ కూడా పెద్దగా ఏం లేవు. పూజా హెగ్డె మరో సూపర్ హిట్ కొడితే కచ్చితంగా తెలుగులో కూడా ఛాన్స్ లు అందుకుంటుంది. ఇప్పటికే యువ హీరోలు పూజా హెగ్డేతో జత కట్టాలని ఆసక్తిగా ఉన్నారట. మరి అది ఎప్పుడు ఎలా కుదురుతుంది అన్నది చూడాలి. కెరీర్ పరంగా కాస్త టఫ్ టైం నడుస్తున్న ఇలాంటి సందర్భంలో పూజా హెగ్డేకి ఒక మంచి సూపర్ హిట్ సినిమా పడాలి. అది సెట్ అయితే మళ్లీ కెరీర్ రైట్ ట్రాక్ లోకి వచ్చేస్తుంది.




# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్

బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టులు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి షీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# రాత్రికి రాత్రే సమాధులు మాయం

- **పూర్వీకుల అస్తికలు ఇవ్వాలని డిమాండ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు టి. యదేశ్**
- **మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడాలో ఘటన**
- **సమాధులలో అస్థికలను మాయం చేసిన ఓ రియాల్టర్ పై కేసు నమోదు చేసిన కుటుంబ సభ్యులు**



**నేటి సాక్షి ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని డబిల్ గుడా గ్రామంలో.. బిజెపి మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదీష్ మాట్లాడుతూ. సమాధుల తీసేటప్పుడు కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా



తీస్తారు అంటూ.. ఎంతటి వారైనా సరే దళితులకు న్యాయం జరిగేంత వరకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది అంటూ... రాత్రికి రాత్రి సమాధులు మాయం... పూర్వీకుల ఆస్తికలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కుటుంబీకులు... ఓ రియల్ టర్ పై కుటుంబీకుల ఆరోపణ. న్యాయం చేయాలని విన్నపం. దళితుల స్మశాన వాటికలో గోరీలను కూల్చేసి, బొందలు తవ్వి, అందులో అస్థికలను మాయం చేశాడు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది గ్రామస్తులు వివరాల ప్రకారం.. డబిల్ గూడా దళిత కుటుంబానికి చెందిన జన్నపాక కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 24 లో సొంత వ్యవసాయ భూమిలో సమాధులు పెట్టుకున్నారు స్థలాన్ని వదిలేసి 2006లో హైదరాబాద్కు చెందిన ఓ రియల్ ఎస్టేట్



వ్యాపారికి భూమిని విక్రయించారు ఈ భూమి ముగ్గురి చేతులు మారి ప్రస్తుతం రవి వర్మ అనే వ్యక్తి పేరు పై ఉంది స్మశాన వాటిక స్థలంలో ఇప్పటికే గోరీలు నిర్మించారు వీటిని తొలగించాలని కొద్ది రోజులుగా ప్రణాళికలు వేస్తున్న ఆయన ఆదివారం అర్ధరాత్రి తన అనుచరులతో గోరిలను తవ్వేసి అందులో అస్థికలను మాయం చేశారు సోమవారం తెల్లవారుజామున ఇది గమనించిన బాధ్యత కుటుంబ సభ్యులు పూర్ణ విలపించారు కనీసం సమాచారం ఇవ్వకుండా తమ పొలంలోని గోరీలను ధ్వంసం చేయడంతో పాటు అస్థికలను ఆనవాళ్లను కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమాధులను తీసేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జనపగా బాలమని అంజమ్మ బాలు రాములు తదితరులు డిమాండ్ చేశారు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఘటనపై బిజెపి పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేశ్ తీవ్రంగా ఖండిస్తూ... కుటుంబ సభ్యులకు.. అస్థికలను అందజేయకపోతే.. బిజెపి పార్టీ నాయకులతో పాటు... దళిత నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు టి యదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా...



**బిజెపి పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. టి యాదేశ్**

# వైయస్సార్ అడుగుజాడలలో నడుద్దాం



- **మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన.. ఆవుల యాదయ్య**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ... జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, పేదలకు భరోసా ఆరోగ్యశ్రీ ప్రదాత పేదల పెన్నిధి ప్రజా పాలనకు నిలువెత్తు ఆదర్శం ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం ఫీజు రియంబర్స్మెంట్ రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు రూపకల్ప నా చేసిన ఘనత పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా నేత మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అంటూ వైయస్సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య అన్నారు ఆంధ్రప్రదేశ్ దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకోవాలని రాజశేఖరరెడ్డి లాంటి మహాతమైన వ్యక్తి మరొకరు పుట్టారని ప్రస్తుతం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని ఆయన ఆశయాలు అడుగుజాడల్లో అందరం నడుస్తున్నామని ప్రతి కార్యకర్త కూడా నడవాలని పిలుపునిచ్చారు చరిత్ర మరువని నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... మండల నాయకులతోపాటు.. మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు ముదిరాజ్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# శాశ్వతంగా ప్రజల హృదయాలలో..వైయస్సార్

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఘన నివాళి**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 02 :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ గ్రామంలో, అనంతరం, అల్మాస్ గూడ వైఎస్ఆర్ పార్క్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వై ఎస్ ఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేశాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల




రాజేందర్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, మల్గరి శ్రీధర్ రెడ్డి, వినోద్ నాయక్ , గట్టు బాలకృష్ణ, రామిడి రామకృష్ణారెడ్డి, బొల్లపల్లి కుమార్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, ఇక్కే శ్రీనివాస్, నరహరి గౌడ్, వంగేటి కొండల్ రెడ్డి, సంరెడ్డి గోవింద్ రెడ్డి, యాదయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్ అభిమానులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

# టి.టి.డి గోసంరక్షణ కమిటీ సభ్యుడు కోటి శ్రీధర్ కి సన్మానం లక్ష్మీ నివాస్

**టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



**నేటి సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:** తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) గో సంరక్షణ సెల్ ఎక్స్పర్ట్ కమిటీ సభ్యునిగా నియమితులైన కోటి శ్రీధర్ ని (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఘనంగా సన్మానించారు. గోవు సంరక్షణకు నిబద్ధతతో పనిచేస్తూ, గోమాత సేవలో తనదైన ముద్రవేసిన కోటి శ్రీధర్ , ఈ అరుదైన బాధ్యతకు ఎంపిక కావడం గర్వకారణమని లక్ష్మీ నివాస్ ప్రశంసించారు. నూతన పదవికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సంస్థ ప్రతినిధులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. గోమాత సేవలో అలుపెరగని కృషి చేసే ప్రతి వ్యక్తికీ ఇదొక ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు

# లక్ష్మీపురం కూడలి సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరంలోని లక్ష్మీపురం కూడలి వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులు ఆకర్షణీయంగా త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో డిప్యూటీ మేయర్ల వినతి మేరకు మంగళవారం తొండమాన్ చక్రవర్తి, హీరో హెూండా షో రూమ్ పక్కన గల మాస్టర్ ప్లాన్ రోడ్లు, పద్మావతి పురం, లక్ష్మీపురం కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లక్ష్మీపురం కూడలిని ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. ఆ పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. తొండమాన్ చక్రవర్తి, హీరో హెూండా షో రూమ్ పక్కన గల మాస్టర్ ప్లాన్ రోడ్ల ను తిరుచారూరు బైపాస్ రోడ్డు లో కలిసేలా చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని డిప్యూటీ మేయర్లు, పద్మావతి పురం పంచాయతీ వారు కోరారని తెలిపారు..ఆ మేరకు ఈ రెండు మాస్టర్ ప్లాన్ రోడ్లు పరిశీలించామని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శిల్ప, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, పద్మావతి పురం సర్పంచ్ రాజేంద్ర, గణపతి నాయుడు తదితరులు ఉన్నారు..

# బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని కలిసిన కలకోటి రామన్న

**తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02':** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో... బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ కి తెలంగాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి రామన్న బందల యాదగిరి, పంతజాల భవాని,అల్వాలాల వెంకన్న, మల్లేష్, నర్సింగ్ రావు,ఎసుపాదం తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మహేశ్వరం గడ్డపై.. కవితమ్మకు మద్దతుగా అభిమానులు

**మహేశ్వరంలో కవితమ్మకు అండగా ఉంటాం.. పల్నాటి నరేష్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో…. జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమితి వ్యవస్థాపకుడు పల్నాటి నరేష్ మాట్లాడుతూ… మా నాయకురాలు అయినటువంటి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుని బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. తప్పకుండా కవితమ్మ ఎలాంటి నిర్ణయం తీసుకున్న .. మహేశ్వరం గడ్డపై పెద్ద ఎత్తున అభిమానులు తల్లి రావడం జరుగుతుంది పల్నాటి నరేష్ నేత తెలంగాణ జాగృతి నాయకులు

## దివ్యంగ విద్యార్థులకు మెగా మెడికల్ క్యాంప్




**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యా గుట్ట భవిత పాఠశాల లో మంగళవారం ప్రత్యేక విద్యను అభ్యసిస్తున్న 8 మండలాలకు (కోరుట్ల,కథలాపూర్ ,మెడిపల్లిభిమారం, రాయికల్ ,మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ )చెందిన దివ్యంగ విద్యార్థులకు జిల్లా విద్యశాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ జరిగింది.ఈ శిబిరంలో దివ్యంగ విద్యార్థులకు డాక్టర్లు శ్రూష కాంబ్లీ,తుషార్ ద్వేవది లు పరీక్షలు నిర్వహించి సహాయ ఉపకరణల గుర్తింపు మరియు నిర్ధారణ చేసి వారికి అవసరమైన ఉపకరణాలు ALIMCO సంస్థ వారు త్వరలో అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రవిందర్, జిల్లా సర్వశిక్ష కమ్యూనిటీ కోర్డినేటర్ కె.మహేష్,మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయురాలు టి.మీరాబాయి, సి.ఆర్.పి పి.గంగాధర్,ఐ.ఈ.ఆర్.పిలు భాగ్యలక్ష్మి,స్రవంతిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లుకు నేడే చివరి తేదీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వెదురుకుప్పం డా"వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం రిజిస్ట్రేషన్ కొరకు నేడు అనగా 03-09-2025 చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపల్ డా. బి.అన్నపూర్ణ శారద గారు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు చేరదలిచినవారు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ ఒరిజినల్ తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో కళాశాలకు వచ్చి సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు: డా.భరణి నాథ్ రెడ్డి 9885125771, నరేంద్ర బాబు 7702917803, డా. భీమ మోహన రావు 9704425888

## మానవతా మూర్తి.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- **ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ నందు16 వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి. ఓబుల్ రెడ్డి**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్ .ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ .వి .వెటర్నరీ యూనివర్సిటీ నందు దివంగత నేత డాక్టర్ .వైయస్. రాజశేఖర్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసి, పూలమాలవేసి ,ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్. బి .ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారు ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీకి 2004 సెప్టెంబర్ 30న వర్సిటీ ఏర్పాటుకు బీజం పడే విధంగా కృషి చేశారు .అంతేకాకుండా అప్పట్లో వెటర్నరీ కళాశాల స్వర్ణోత్స వాలకు ముఖ్యఅతిథిగా హాజరై కళాశాలను యూని వర్సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు .25 జూలై 15న వర్సిటీ గుర్తింపుని ఇచ్చారు. 145 కోట్లు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారు .అంతేకాకుండా ఈరోజు వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలో దాదాపు 35 కళాశాలలో 3500 విద్యార్థులు చదువుతున్నారు. 300 పైగా అధ్యాపకులు .2500 బోధ నేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇంతటి ఘనత కేవలం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారికి మాత్రమే దక్కింది .అంతేకాకుండా ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువు చదవాలని ఫీజు రియంబర్స్మెంట్ అనేటువంటి నూతన పథకానికి శ్రీకారం చుట్టినటువంటి మహనీయుడు డాక్టర్ .వైయస్ .రాజశేఖర్ రెడ్డి గారు, అంతేకాకుండా ఆరోగ్యశ్రీ ప్రధాత ,జలయజ్ఞం చేపట్టిన దార్శనికుడు అని తెలిపారు. విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఎస్. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ పథకం నిర్వీర్యం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రియంబర్స్మెంట్ కి తూట్లు పెడుతున్నారు .ఆరోగ్యశ్రీ ఆటకెక్కింది మళ్లీ ఈ పథకాలు అన్ని పునరావృతం కావాలంటే దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారి కుమారుడు జగన్మోహన్ రెడ్డి గారు మరొక్కసారి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు విద్యార్థి విభాగం నేతలు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం మాజీ రాష్ట్ర కార్యదర్శి మనీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి ,విద్యార్థి విభాగం నేతలు మోహన్ రెడ్డి ,వెంకటేష్, ధర్మేంద్ర ,కిరణ్ ,మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం డౌన్ డౌన్ నినాదాలతో మారుమోగిన బాలాపూర్ చౌరస్తా




- **బీడు భూముల్లో నీళ్లు పారించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సీబీఐ కేసులా..? సిగ్గు సిగ్గు: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో…. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ…. బీడు భూముల్లో నీళ్లు పారించి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తే సిబిఐ కేసుల సిగ్గు సిగ్గు అని రేవంత్ సర్కార్ ను దుయ్యబట్టారు కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాలాపూర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణను పచ్చని గడ్డగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందుంచి బహిర్గతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హొయ్ఫుతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బగ్గుమన్న మహేశ్వరం-రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- **తెలంగాణ నది జలాలను పక్క రాష్ట్రాలకు తరలించే ప్రయత్నం ఆంగోతురాజు**
- **సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేయడమే**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అంగోత్ రాజు మాట్లాడుతూ…బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు . సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం. కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మహేశ్వరంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు%ౌ %.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది… సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా.ప్రాజెక్టునుమూసేయడమే….నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు…..తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి….లేదంటేమున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని. బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని… ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే గురించి పట్టించుకునే వారే కరువయ్యారన్నారు కాడమోని ప్రభాకర్ పిఎసిఎస్ డైరెక్టర్ మహేశ్వరం మండలం

## ఈనెల 8న కందుకూరుకి మందకృష్ణ మాదిగ రాక



- **కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.. బక్కని రవి మాదిగ**
- **వికలాంగులకు 6000 వితంతులకు 4000 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రవి మాదిగ**
- **గత ఆరు సంవత్సరాల నుండి భర్తలను కోల్పోయిన.. వితంతులకు ఇప్పటికీ ఆసరా పించన్లు రావడం లేదు**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలో.. రఘుపతి కాంప్లెక్స్ లో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగమాట్లాడుతూ. కందుకూరు మండలానికి. 8 తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగులు 6000. వృద్ధులు 4000. వితంతువులకు 4000 పె పెంచాలని డిమాండ్తో మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వికలాంగుల 6000 వేలు ఇస్తామని వృద్ధులకు వితంతువులకు 4000 ఇస్తామని 20 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వకపోవడానికి నివసిస్తూ కందుకూరు మండల కేంద్రంలో వికలాంగులు వృద్ధులు వితంతువుల పింఛన్దారుల మహాసభ నిర్వహిస్తున్నాం కాబట్టి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి వికలాంగులను వృద్ధులను వితంతువులను తరలించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి నడుక్కూడా అర్జున్ మాదిగ వర్కల కుమార్ మాదిగ పెండ్యాల మల్లేష్ మాదిగ యాదయ్య మాదిగ విజయ్ మాదిగ సురేష్ మాదిగ రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 సెప్టెంబర్2025


# ప్రభుత్వ భూములను కబ్జా నుంచి కాపాడాలి

- రియల్ ఎస్టేట్ కబ్జాలను అడ్డుకోవాలి
- ఎమ్మెల్యే, ఏంపీలు ప్రభుత్వ భూములపై దృష్టి సారించాలి.
- పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించాలి.
- ప్రెస్ మీట్ లో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ డిమాండ్



**నేటిసాక్షి - లక్షెట్టిపేట, సెప్టెంబర్ 2(రేగుంట ప్రసాద్):** ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కబ్జాల నుంచి కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదసి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములతో పాటు చెరువులు, కుంటలు,ఇరిగేషన్ కాలువలు కూడా కబ్జాకు గురవుతున్నాయన్నారు. పట్టణంలోని మోదెల శివారులోని సర్వే నెంబర్ 59/అ లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. అదే విధంగా బోట్లకుంట, మంగలి కుంట, చాకలి కుంట చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని వివరించారు. బోట్లకుంటలోని ఇందిరమ్మ గద్దె ప్రాంతంలోని కెనాల్, ఆ పరిసర ప్రాంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. మున్సిపాలిటీ, మండలంలోని పలు చెరువులకు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ హద్దులను నిర్ధారించాలన్నారు. ఈ కబ్జాలపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలపాలని ప్రశ్నించారు.మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఎంపీ వంశీ కృష్ణ లు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలం ఉంటేనే ప్రజల కోసం పలు కార్యాలయాలను నిర్మించవచ్చన్నారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని,ఇప్పటికే మందమర్రి మండలంలో ఇదే విధంగా కబ్జాలు జరిగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పలు ప్రభుత్వ భూములను కాపాడినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిషేదిత భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ పేర్ల తో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలోని భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో ఆయా శాఖల అధికారులకే తెలియాలన్నారు. నాలా కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీతో పలు గ్రామాల్లో వెంచర్లు వేసి చుట్టూ పక్కల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నట్లు తెలిపారు. సరైన అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను విక్రయిస్తున్న కూడా అధికారులు మామూలుగా తీసుకుంటున్న నేపథ్యంలో త్వరలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ భూములను కాపాడి వాటికి హద్దులను నిర్ణయించి, ఆ స్థలాల్లో బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, నియోజకవర్గ అధ్యక్షుడు మోత్కూరి నారాయణ గౌడ్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో యూనివర్శిటీలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 02: ది అపోలో యూనివర్శిటీ, స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం%-%2025ను మంగళవారం సాయంత్రం అపోలో నాలెడ్జ్ సిటీ AKC ప్రాంగణంలోని క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ గర్వకారణం, హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించడం ద్వారా కార్యక్రమాన్ని ఆరంభించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 23వ తేదీ నుంచి యూనివర్శిటీలో వారం రోజులపాటు కబడ్డీ, కోకో, రన్నింగ్ రేస్, టగ్ ఆఫ్ వార్ వంటి సాంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. క్రీడాపోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు హాజరై విజేతలకు మెడల్స్ అందజేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అధికారులు అభినందించగా, సహ విద్యార్థులు హర్షధ్వానాలతో ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి–"ఆరోగ్యమే మహాభాగ్యం – క్రీడలే జీవనశక్తి" అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అందరూ క్రీడలను జీవన విధానంలో భాగం చేసుకోవాలని సంకల్పించారు. కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. ఆగస్టిన్ సీవోవో నరేష్ కుమార్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ రామయ్య ఇటుమల్ల, స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. స్వప్న, ఫిజికల్ ఎడ్యూకేషన్ ఎడి దిలీప్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు ఈ వేడుకకు హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మరికల్ లో బిఆర్ఎస్ పార్టీ ధర్నా, రాస్తారోకో

## మండల తాసిల్దార్ కి వినతి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో చేపట్టిన కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని కాంగ్రెస్ హామీలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది అని పాక్స్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టాలంటూ, నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు అని దీనికి జవాబు చెప్పాలని మండల నాయకులు లంబాడి తిరుపతయ్య నిలదీశారు. వినతి పత్రాన్ని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లంబడి తిరుపత ఆధ్వర్యంలో తాసిల్దార్ రామకోటి గారికి అందజేశారు. డిమాండ్ పత్రాన్ని మండల కేంద్రాలలో నిర్వహించిన రాస్తారోకో,ధర్నా కార్యక్రమములో నారాయణపేట జెడ్పి చైర్మన్ సురేఖ, మాజీ మండల వైస్ ఎంపీపీ ఎం రవి, మరికల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, మరికల్ మండల పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, వీర బసంత్ కుమార్ ,సంపత్ కుమార్, కృష్ణారెడ్డి, సురిటి చంద్రశేఖర్, హచ్చు శ్రీనివాసులు, రాజేందర్ రెడ్డి, కనుగంటి నారాయణ, మిట్టమీది నర్సింలు, నరసింహ గౌడ్, పసుపుల నర్సింహారెడ్డి, వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, బాలయ్య గౌడ్, బాలకృష్ణ రెడ్డి, సతీషు విష్ణువర్ధన్ రెడ్డి, రామస్వామి,మండల నాయక్ పాల్గొన్న మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 02:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బదనాం చేయడానికి ప్రయత్నిస్తుందని మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. నర్సంపేట నుండి మల్లంపల్లి వెళ్లే మధ్యలో నల్లబెల్లి క్రాస్ ఎన్ హెచ్ 365 రహదారి పై బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నల్లబెల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి మాట్లాడుతూ సుంకిశాల, ఎస్ఎల్‌బీ, పోల వరం ప్రాజెక్టు కూలిపోతే లేని కమిషన్ కాళేశ్వరం రెండు పిల్లర్ల కుంగితే కమిషన్ వేయడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపిం చి గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర పన్నుతున్నాడన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారని వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చూపిస్తున్నారన్నారు. ప్రాజెక్టు నిర్మించిన ఎల్అండ్‌టీ సంస్థనే మరమతు చేసే బాధ్యత తీసుకుంటుందని చెప్పినా అనుమతి ఇవ్వకుండా, రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగా చారి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ బాధ్యులు మామిళ్ళ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ నాన్న బోయిన రాజారామ్ యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ యూత్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దుఃఖం లో ఉన్న కుటుంబానికి చేయూత ఈశ్వర బంధం




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 2:** మనిషి చనిపోతే దుఃఖంలో ఉన్న కుటుంబానికి అంత్యక్రియలకు వచ్చిన బంధుమిత్రులకు కడుపునిండా భోజనం నింపే కార్యక్రమంలో భాగంగా బిఎల్ఆర్ ప్రవేశపెట్టిన ఈశ్వర బంధం కార్యక్రమం ప్రజల మన్ననలు పొందుతుంది. వేములపల్లి మండలం సలుకునూరు గ్రామానికి చెందిన చినపాక నాగమ్మ చనిపోగా మంగళవారం అంత్యక్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ తాను ప్రవేశపెట్టిన ఈశ్వర బంధం కార్యక్రమంలో భాగంగా 200 మందికి భోజనాలు పంపించారు. వినూత్న కార్యక్రమాలతో ముందుండే బిఎల్ఆర్ ప్రజల చేత ప్రశంసించబడుతున్నారని సలుకునూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# స్థానిక సమస్యలపై అధికారులను నిలదీసిన బిజెపి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2:**పేట మరికల్ మండల కేంద్రం లోని హనుమన్వాడ నుంచి తోట గేరి వెళ్లే దారిలో సిసి రోడ్డు పైన మురుగు నీరు మరియు వర్షపు నీళ్ళు నిలిచి అద్వానంగా మారి చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులకు పిల్లలకు డెంగ్యూ మరియు మలేరియా లాంటి జ్వరాలు వస్తున్నాయి. వీటిపై వెంటనే చర్యలు తీసుకొని ఈ మురుగు నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ మరియు ఆయిల్ బాల్స్ వేయాలని పంచాయతీ సెక్రెటరీ గారిని బిజెపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ గారు కోరడం జరిగింది. మునుముందు కూడా స్థానిక సమస్యలపై బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోలేముని రమేష్, వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సీమ శివ కుమార్, వడ్డే శ్రీరామ్ నిఖిల్, చిత్తనూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ కు నివాళులర్పించిన డిసిసి అధ్యక్షుడు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అద్భుతమైన పథకాలను తీసుకువచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.



**నేటి సాక్షి, కోటపల్లి:** చెన్నూర్ నియోజక వర్గం కోటపల్లి మండల కేంద్రంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జి సైదల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో మంచి పరిపాలన అందిస్తున్నారని, మంచి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు వారు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# కామ్రేడ్ రామకృష్ణకు ఘన నివాళి

రామకృష్ణ కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 02 :** కామ్రేడ్ రామకృష్ణ 10 వర్ధంతిని స్థానిక నెమలి వెంకటరెడ్డి భవన్ సిపిఎం పార్టీ ఆఫీసులో ఘనంగా నివాళులర్పించారు ముందుగా రామకృష్ణ కుమారుడు తేప్పలి కిషోర్ బాబు రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిపిఎం పార్టీ మండల నాయకులు అయిన ఎస్ఆర్ రమణ మాట్లాడుతూ రామకృష్ణ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కొరకు పని చేస్తూ వ్యవసాయ కూలీలకు రైతులకు అండగా ఉంటూ వారి కోసం అనేక పోరాటాలు చేసిన ధీరునిగా కొనియాడారు వెలుగోడు రిజర్వాయర్ కు అబ్దుల్లాపురం దగ్గర తూము ఏర్పాటు చేయించి ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు నీటి సౌకర్యం కలిగించి రైతంగానికి ఎనలేని కృషి చేశాడని పేర్కొన్నారు కొత్తపల్లి పాములపాడు మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం నిరంతరం పోరాటం చేశాడన్న పేదలకు భూములు ఇప్పించివారికి పట్టా స్థలాలు ఇవ్వాలని రైతులకు బావులను కుంటలను త్రవ్వించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చారని పేర్కొన్నారు వ్యవసాయ కూలీలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి అనేక సమస్యలపై విజయం సాధించడం జరిగిందన్నారు ఎల్లప్పుడూ ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషించి రైతంగానికి జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు నిరంతరం కృషి ఆయన సేవలు మ-రువలేని అన్నారు అనంతరం అతని కుమారుడు తేప్పలి కిషోర్ బాబు మాట్లాడుతూ మా నాన్న గురించి మీరు ఇంత వివరంగా వివరిస్తుంటే మాకు ఆశ్చర్యం వేస్తుందని ఇలాంటి నాయకునికి కొడుకుగాజన్మించినందుకు చాలా ఆనందంగా గర్వంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి సోమన్న ఎం రాజు ఎస్ బాలయ్య పురుషోత్తం తేప్పలి సుశీల్ బాబు మాల మహానాడు నాయకుడు కలబండి అంకన్న తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యేలిమేటి అమరేంద్ర రెడ్డి

మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02:** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్-బాలాపూర్ గ్రామంలో మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ పూజలు, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి హాజరై గణనాథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన్ శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, టిల్లు, అఖిల్, రంగయ్య, వెంకటేష్, నరేందర్ అరేకర్, అరవింద్ గౌడ్, సురేశ్ గౌడ్, అంజా అషిక్, విజయ్, రఘువేందర్, ఆనంద్, ఎ. ప్రశాంత్, కె. అరవింద్, జి. శ్రీనివాస్, కె. శివ, సురేశ్, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, శివరెడ్డి, ఉమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే భూమి పూజ




**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్ లో మంగళవారం రూ. 84 లక్షల నిధులతో చేపట్టే డ్రైనేజీలు, సిసి రోడ్లు, బస్టాండు, అంగన్వాడి భవన నిర్మాణాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యాన పంటలు వేసుకోవాలి

మునగ పంటను పరిశీలిస్తున్న : ఎంపీడీవో చంద్రశేఖర్ ,ఏపీవో జయంతి



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 02 :** రైతులు ఉద్యాన పంటలైన కొబ్బరి మునగ బొప్పాయి వంటి పంటలు వేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ఏపీఓ జయంతి రైతులకు సూచించారు మండల పరిధిలోని చెలిమిళ్ళ గ్రామంలో సూర్య కుమార్ మధు కుమార్ రైతులకు చెందిన మునగాకు పంటలను మంగళవారం వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని అది వారి ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందన్నారు ఎల్లప్పుడూ ఒకే రకమైన పంటలు వేసుకోవడం ద్వారా భూసారం తగ్గి పంట దిగుబడి కూడా తగ్గుతుందని ఇది రైతులకు అంత లాభదాయకంగా ఉండదని తెలిపారు ఏపీవో జయంతి మాట్లాడుతూ ఉద్యాన పంటలు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 100% సబ్సిడీ లభిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు రైతులు వేసిన మునగ పంటలను పరిశీలించి వారు సంతృప్తి వ్యక్తం చేశారు మిగతా రైతులు కూడా ఉద్యాన పంటలవైపు మొగ్గు చూపాలని రైతులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు రైతులు పాల్గొన్నారు

# రైతు బాంధవుడు దివంగత నేత వైఎస్సార్




- వైఎస్ఆర్ కు ఘన నివాళులు అర్పిస్తున్న వైయస్సార్సీపి శ్రేణులు

**నేటి సాక్షి పాములపాడు సెప్టెంబర్ 02 :** రైతు బాంధవుడు ఆరోగ్యశ్రీ ప్రాణప్రదాత ఉచిత విద్యుత్ కు ఆధ్యుడు ప్రజల మదిలో గూడు కట్టుకున్న పేదల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ మండల కన్వీనర్ నాగరాజు, కోఆప్ట్ మెంబర్ ముర్తుజావలి, అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పాములపాడు లోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని చురకొన్న నాయకుడు వైఎస్ఆర్ అని తెలిపారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మయుడుగా వైఎస్ఆర్ నిలిచిపోయారని పేర్కొన్నారు తెలుగు ప్రజలు ఉన్నంత వరకు ఆయన వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు నిరంతరం బడుగు బలహీనవర్గాలు పేదల కోసం తపించిన గొప్ప లీడర్ వైయస్సార్ అని కొనియాడారు వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ కూడా ప్రవేశపెట్టలేదని అవి ఇప్పటివరకు కొనసాగు తున్నాయంటే వైయస్సార్ కారణమన్నారు రైతులకు రు-ణమాఫీ నిరంతరం ఉచిత విద్యుత్ పంపిణీ చేసి రైతు బంధువునిగా కీర్తింపబడ్డారన్నారు పేదలకు ఆరోగ్యశ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ,108 వంటి ఎన్నో ప్రజా రంజక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ఆర్ దేనని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా మార్చిన నాయకుడు వైయస్సార్ అని చెప్పారు ఇప్పుడు కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంపై వైసిపి నాయకులు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాలునాయక్ ఎస్ శివలింగం యుగంధర్ రెడ్డి ఓబుల్ రెడ్డి దర్గయ్య స్వామి దాసు మాలిక్ కరుణాకర్ లింగస్వామి చెలిమిల సర్పంచ్ చంద్రారెడ్డి ఎంపీటీసీ సురేష్ అంబన్న గోపాల్ మండలంలోని అన్ని గ్రామాల నాయకులు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# కాళేశ్వరం నివేదికపై సబితా ఇంద్రారెడ్డి ధర్నా

- సీఎం డౌన్ డౌన్ నినాదాలతో మారుమోగిన బాలాపూర్ చౌరస్తాలి
- కాళేశ్వరం తెలంగాణ జీవనధా ..- సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 02:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన గోష్ కమిషన్ పైన అగ్నిజ్వాలలై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు.మంగళవారం మహేశ్వరం నియోజకవం-గ్గము పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లెల్లగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నల్ల జెండాలు, కండువాలతో పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు నిరసన తెలియజేస్తూ కాలేశ్వరం



ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని అగ్ని జ్వాలలై భగ్గుమన్న గులాబీ శ్రేణులు సీఎం డౌన్ డౌన్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు.. కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలి అంటూ నిరసన నినాదాలు తో బాలాపూర్ చౌరస్తా గులాబీ శ్రేణుల ఆగ్రహ జ్వాలల నిరసనలతో దద్దరిల్లిపోయినది.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు %-% పీసీసీ కమిషన్ అని సబితా ఇంద్రా రెడ్డి ఎద్దేవా చేశారు.జూదములో కౌరవులు గెలిచారు, కానీ యుద్ధంలో పాండవులు గెలిచారు.,. .కెసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివి లేని తనానికి నిదర్శనమని తెలియజేస్తూ ,.. వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే,..కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్ లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల ఉపయోగం... వీటన్నింటి సమాహారం కాళేశ్వరం అని తెలుసుకోవాలని అన్నారు. కాలేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు..... వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు అని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అని కొనియాడారు .పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి అని అన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ - బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని అన్నారు.త్వరలో కాంగ్రెస్ , బీజేపీ లకు సమాధి కట్టే మరో తెలంగాణ ఉద్యమం మొదలు కాబోతున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ హోయ్చుతం శ్రీధర్, చిలకమర్రి నరసింహ, మురుకుంట్ల అరవింద్, బీఆర్ఎస్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

- ఆరు మండలాల్లో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు
- నాలుగు మండలాలకు హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- పలు చోట్ల అన్నదానాలు, పాలాభిషేకాలు, రక్తదానాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆరు మండలాల్లో మహానేత వైఎస్ఆర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాలుగు మండలాల్లో జరిగిన వర్ధంతి వేడుకలకు హాజరవగా మిగతా రెండు మండలాల్లో స్థానిక పార్టీ నేతలు నిర్వహించారు. రామచంద్రాపురం మండలం నెన్నూరు, పీవీపురం నుంచి ప్రారంభమైన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ప్రతి పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలో కుంట్రపాకం పంచాయతీలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం గ్రామస్తులు వైఎస్ఆర్‌పై అభిమానంతో 14 మంది రక్తదానం చేశారు. అలాగే చిగురువాడ పంచాయతీలోని వైఎస్ఆర్ విగ్రహానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతులు మీదుగా పాలాభిషేకం చేయించారు. అనంతరం స్థానికులకు అల్పాహారం వితరణ చేయగా మండల పార్టీ నేతలు అక్కడకు చేరుకుని మహానేతకు శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద జరిగిన వర్ధంతి వేడుకలకు మండల పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత పేదలకు అన్నదానం చేశారు. అలాగే పాకాల పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి నిలువెత్తు పూలమాలతో అంజలి ఘటించిన నేతలు అక్కడి ప్రజలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అలాగే చిన్న గొట్టిగల్లు మండలంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎర్రావారిపాళెం మండలంలో పార్టీ నేతలు, కార్యకర్తలు మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరై వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం ఎంపిపి ఎ వి బ్రహ్మానందం రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దుల చంద్రశేఖరరెడ్డి, టి గిరిధర్ రెడ్డి,వల్లేటి భాను కుమార్ రెడ్డి, యన్ యోగానంద రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, భాస్కర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి,మునేంద్రబాబు, సతీష్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పురుషోత్తం నాయుడు, ప్రశాంత్, ప్రతాప్ యాదవ్, తిరుపతి రూరల్ నాయకులు ముచ్చేలి ధరణీ కుమార్ రెడ్డి,శుభ పద్మనాభం రెడ్డి,కరిముళ్ళ వళ్ళీ, మల్లె మొగ్గలు ఉమాపతి,యశోదమ్మ, శివశంకర్ రాజు, నారాయణ రెడ్డి, తుంటి సుధా యాదవ్, చిన్ని యాదవ్, దామినేటి కేశవులు,చెంగల్ రెడ్డి, జ్యోతి నాథ్ రెడ్డి, శశిధర్ రెడ్డి,బత్తల గోపి,చంద్రగిరి ఎంపిపి హేమేంద్రికుమార్ రెడ్డి,నాయకులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, మస్తాన్,మల్లం చంద్రమౌళి రెడ్డి, శంకర్ యాదవ్,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,అగరాల దేవరాజులు రెడ్డి, పాకాల ఎంపిపి లోక, నాయకులు నంగా నరేష్ రెడ్డి, వినాయక ,సింహాల మోహన్, నాగార్జున రెడ్డి,సాకిరి భూపాల్, భారీ సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలవాలి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో గెలిస్తేనే సాధించి ఎంపీ పదవికి సార్థకత
- మహబూబ్ నగర్ ఎంపీ.డీకే అరుణమ్మ

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలమూరు జిల్లాలోని ప్రతి స్థానంలో భారతీయ జనతా పార్టీ గట్టిగా పోటీ చేసి అధిక మెజార్టీతో గెలవాలని అప్పుడే తాను సాధించిన ఎంపి పదవికి సార్థకత చేకూరుతుందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణమ్మ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సేవ పక్వాడ్ ఖేలో పార్లమెంట్ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి తో కలిసి ఎంపీ డీకే. అరుణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే.అరుణమ్మ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా చేసే సేవ కార్యక్రమం అని కార్యకర్తలకు తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కార్యకర్తలకు ఎంపి సూచించారు. అలాగే కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క బూతు స్థాయి నుండి కార్యకర్తలు సేవా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రతి గ్రామం మరియు మండల స్థాయిలలో రక్తదాన శిబిరం, క్రీడా టోర్నమెంటులు, అన్నదానం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు ప్రశాంత్ రెడ్డి సూచించారు. నూతనంగా ఎన్నుకోబడిన ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కౌన్సిల్ మెంబర్స్ కు డీకే అరుణమ్మ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్ల శంకర్,నాగేశ్వరావు, బాలకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి. రమేష్,రాష్ట్ర నాయకులు పడాకుల బాలరాజ్,రవీందర్ రెడ్డి, యజ్ఞ భూపాల్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, నూతనంగా నియమితులైన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో



**నేటిసాక్షి, రాయికల్ :** కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం రాయికల్ లో బిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. రాయికల్ మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ధర్నాను భగ్నం చేయడంతో తెలంగాణా తల్లి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ కుమార్, మండల కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపిపి మహేశ్వర్ రావు ,మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ, కన్నక మహేందర్, నాయకులు ఎలుగందుల లింగం గౌడ్ , పోతనేని రాజేందర్ గౌడ్, డా.రఘునాథ్ ,దుగ్యాల రమాపతిరావు, ప్రశాంత్ రావు, నీలి రమేష్ , సుతారి తిరుపతి, సంతోష్ రావు, సత్యం గౌడ్, శివనీతి గంగారెడ్డి , తలారి బాబ్లు , రాంప్రసాద్ ,భానవత్ వెంకటేష్ , శ్రీనివాస్ రావు ,భూక్య లక్ష్మి, దారవత్ శ్రీను, భూక్యశంకర్ నాయక్,అలుపట్ల లక్ష్మణ్ , సింగిరెడ్డి జలపతి రెడ్డి, ఆకుల నరేష్, దువ్వక సురేష్, భూపతి హరీష్,అంబల్ల రాంరెడ్డి, బేతి లక్ష్మరెడ్డి ,రాజనర్సయ్య, రవీందరరావు, నర్సింగరావు , పెండెం గణేష్ ,నర్సయ్య,వినోద్, మహేష్ , రాంచంద్రం , నరేష్, ముత్యపు రాజు, అరికెల్ల రాజు, లింగన్న,గంగాధర్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి పరులకు పాలాభిషేకం చేయడం సిగ్గు చేటు

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షితొగుట సెప్టెంబర్02 :** మండలంలో స్థానిక గెస్ట్ హౌస్ లో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీగా కాంట్రాక్టులతో ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి ప్రాణహిత చేవెల్లలకు పనులు నిర్వహించింది కొత్త ప్రభాకర్ రెడ్డి కంపెనీలు కాదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి సొరంగం ద్వారా పనులతో పాటు కాలువల నిర్మాణానికి కొత్త ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్టర్ గా ఉన్నది గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన కెనాల్ ద్వారానే నేడు మల్లన్న సాగర్ రిజర్వాయర్లకి నీరు విడుదలవుతుందని అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ ను కావేరి సీడ్స్ భూముల కోసం నిర్వీర్యం చేసింది మాజీ మంత్రి హరీష్ రావే అని ఘాటుగా విమర్శించారు. తడకపల్లి రిజర్వాయర్ గా ఉన్న రిజర్వాయర్ను కమిషన్లకు ఆశపడి మల్లన్న సాగర్ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు రైతులను యూరియా విషయంలో తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. యూరియాను అందించేది కేంద్ర ప్రభుత్వమని తెలుసుకొని మాట్లాడాలన్నారు.

# వాసవి మాత ఆలయంలో వినాయకుడికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 3 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదిన వేడుకల సందర్భంగా పూజారి తరిమళ హరి శంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నిరసన



**నేటి సాక్షి,వేమనపల్లి :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై ప్రభుత్వం విధించిన సిబిఐ విచారణలు పూర్తిగా వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోలి వేణు మాధవ్ రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్నుతుందని ప్రాజెక్ట్ విచారణకు సీబీఐకి అప్పగించె కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ పై కక్షగట్టి ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కుబిడె వెంకటేశం,మాజీ సర్పంచులు కుబిడె మధుకర్,మొండి,కొండగొర్ల బాపు నాయకులు సంతోష్ బాపు,ప్రదీప్,బుర్ర రమేష్,ఒడిల సుధాకర్,లక్ష్మణ్,సుధాకర్ పాల్గొన్నారు.,

# ఇటిక్యాలలో కుంకుమార్చన పూజలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల భాగంగా మంగళవారం గౌడ సంఘంలో గౌడ యువత ఆధ్వర్యంలో మహిళలచే లక్ష్మీ గణపతి పూజ, లక్ష్మీ కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వేద పండితులు మరంగంటి రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గౌడ అధ్యక్షులు మరిపెల్లి లక్మన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, గౌడ యువత అధ్యక్షులు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, నాయకులు , యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ మంచి నిర్ణయం

## సొసైటీ ఛైర్మన్ హరికృష్ణ రెడ్డి



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 02 :** ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం మంచి పరిణామం అని బిఆర్ఎస్ సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సొంత బిఆర్ఎస్ లో ఉంటూ బిఆర్ఎస్ ఉద్యమ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు పై ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. లిక్కర్స్ స్కామ్ లో జైలు శిక్ష అనుభవించిన కవిత నేడు మాజీ మంత్రి హరీష్ రావు పై ఎంపీ సంతోష్ రావులపై చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. కవితను సస్పెండ్ చేయడంతో బి ఆర్ ఎస్ కు పట్టిన శని వదిలిందని పేర్కొన్నారు. కెసిఆర్ పార్టీ క్రమశిక్షణలో భాగంగా మంచి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

14

బుధవారం
3 సెప్టెంబర్2025


# క్రీడలతో మానసిక ఉల్లాసం-మండల స్థాయి క్రీడా పోటీలు

**(నేటి సాక్షి)తొగుట సెప్టెంబర్02 :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025 లో భాగంగా తేదీ 2-9- 2025 రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగుట ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించనైనది. ఈ క్రీడలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల బాల బాలికలు అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో కోకో ,వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగినది ఈ క్రీడలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతుల ప్రధానం చేయనైనది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా తొగుట మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడలు చాలా ముఖ్యమైనవని అవి విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటాలని తెలిపారు. భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించినారు. ఇట్టి క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బహుమతుల ధాతగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో జడ్పి హెచ్ఎస్ తోగుట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, జెడ్పిహెచ్ఎస్ గుడికందుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ వెంకట్రావు పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నయీమా కౌసర్, జెడ్పిహెచ్ఎస్ కాన్గల్ ప్రధానోపాధ్యాయులు మధు, జెడ్ పి హెచ్ ఎస్ గణపురం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అంజలి, మరియు తొగుట మండల క్రీడా కార్యదర్శి సిహెచ్ మురళీధర్, మరియు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీ పి రామచంద్రారెడ్డి ,టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు రాములు ,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు మల్లేశం, ఎస్టీయూ మండల అధ్యక్షులు జి శ్రీనివాస్, వివిధ పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు ఈ భాస్కర్ రెడ్డి , కనకయ్య, కృష్ణ, సుస్మిత ,నాగ సులోచన అనిత, వివిధ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు , ప్రాథమిక పాఠశాలచిన్న ముత్యంపేట ప్రధానోపాధ్యాయులు జి.సత్యనారాయణ మరియు వివిధ పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు.



# అమ్మ పేరు మీద మొక్కలు నాటుదాం



**నేటిసాక్షి, రాయికల్ :** అమ్మ పేరు మీద మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని పలువురు అన్నారు. మంగళవారం రాయికల్ మండల వ్యాప్తంగా అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కాగా మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో అమ్మ అంటే అందరికీ గౌరవమని, ఇలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడ, గాలిని అందిస్తుందని, పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని, మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్, నాయకులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధివినాయక స్వామి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

### మండల బి ర్ స్ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి



**నేటి సాక్షి తొగుట, సెప్టెంబర్ 02, :** శ్రీ సిద్ధి వినాయక స్వామి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలని బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. తొగుట మండల కేంద్రంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరారు. కార్యక్రమం లో బి ర్ స్ నాయకులు బండారు స్వామీగౌడ్, పిట్ల వెంకట్, కొండల్ రెడ్డి, బాలచంద్రం, బాలేష్ యాదవ్, ఉత్సవ కమిటి సభ్యులు మహిపాల్ రెడ్డి, బాలరాజు స్వామి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు



**నేటిసాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గణేష్ ఉత్సవాలు పురస్కరించుకొని మండల పరిధిలోని చీమలకుంటపల్లి, తదితర గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద మంగళవారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా కుంకుమ పూజలు చేశారు. ఈసందర్భంగా లక్ష్మీ దేవి ప్రతిమ తో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్

**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ ను గురు,శుక్రవారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు 10వేలు,ద్వితీయ 5వేలు అందజేయనున్నారు.ఇట్టి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంట్రీ ఫీ:రూ.300

# పవన్ కళ్యాణ్ వ్యక్తి కాదు, శక్తి!!

### జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ వ్యక్తి కాదు, ఓ శక్తి అని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని 7 మండలాల్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆయా ప్రాంతాల్లో కేక్ కట్ చేసి నేతలకు పంచి పెట్టారు. పేదలకు అన్నాదనం, హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ సాధారణంగా హీరోలకు ఫ్యాన్స్ ఉంటారు కానీ పవన్ కళ్యాణ్‌కి మాత్రం భక్తులుంటారు. ఆయన నటించిన చిత్రాల్లో డిజాస్టర్లు ఉన్నా ఆయన నటనకు మాత్రం ఎవరూ వంక పెట్టలేరు. పవన్ కళ్యాణ్ ట్రెండ్ ఫాలో కాదు.. సెట్ చేస్తాడు.

**నటుడు నుంచి నాయకుడిగా..**

సినీ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు పవన్ కళ్యాన్ 'జనసేన' పార్టీ స్థాపించారు. 2014లో పార్టీ పెట్టిన ఆయన ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు పలికారు. అయితే 2019 ఎన్నికలకు ముందు ఆయన మద్దతు ఉపసంహరించుకుని ఒంటరిగా పోటీచేశారు. అయితే ఆ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో జనసేన ఒకేఒక్క సీటు గెలుచుకుంది. పోగొట్టుకున్నచోటే వెతుక్కోవాలని బలంగా నమ్మే ఆయన వైసీపీ ప్రభుత్వంపై ఎన్నో పోరాటాలు చేసి ప్రజల వైపు నిలబడ్డారు. వైఎస్ జగన్‌ని అథ:పాతాళానికి తొక్కేస్తానని శపథం చేసి మరీ పంతం నెరవేర్చుకున్నారు.

**100 శాతం సక్సెస్ రేట్..**

2024 ఎన్నికల్లో 175 స్థానాలకు గాను ఏన్డీయే కూటమి 164 స్థానాల్లో గెలుపొందగా.. జగన్ నేతృత్వంలోని వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమైంది. 21 సీట్లతో పోటీ చేసిన జనసేన అన్నిచోట్ల గెలుపొంది అరుదైన రికార్డును ఖాతాలో వేసుకుంది. దీంతో పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అటు రాజకీయాలతోనూ, ఇటు సినిమాలతోనూ బిజీగా ఉన్నారు. 1971, సెప్టెంబర్ 2న జన్మించిన పవన్ కళ్యాణ్ నేటితో 54 పూర్తి చేసుకుని 55వ పడిలోకి అడుగుపెడుతున్నారు. చలనచిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా, రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నానని దేవర మనోహర్ పేర్కొన్నారు.

# ఎస్బిఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎస్బిఐ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వారిక ప్రీమియం రూ.20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రీకెవైసి సేవలను ఎస్బిఐ అందించడం జరుగుతుందని వారు తెలిపారు.అవగాహన సదస్సులో ఆర్‌బిఐ ఎజిఎం తాన్య శర్మ, డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్, వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్, రమ్య, ఎల్డిఎం యాదగిరి, ఎంపిడిఓ, అనురాధ ఎజిఎం ఎస్-ఎల్‌బిసి శ్రీహరి నవాబ్‌పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ లతో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.




# తిరుపతి జిల్లా వెలుగు కార్యక్రమాల సమీక్ష

### హాజరైన సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, సెర్ప్ ఎక్స్ -అఫీసియో సెక్రటరీ వాకాటి కరుణ

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశం లో సెర్ప్ సీఈఓ గారు సిబ్బంది తో మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి సారిగా ప్రతి సంఘ సభ్యురాలి పొదుపులు, తీసుకున్న ఋణాలు, వారు చెల్లించిన ఋణాలు, మిగిలిన వాయిదాలు మొదలగు మొత్తం సమాచారం “మన డబ్బులు మన లెక్కల” మొబైల్ యాప్ ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు ప్రతి నెల తెలుసుకునే వెసులుబాటు కల్పించినట్టు తెలియజేసారు.అలాగే ఒక సంవత్సర కాలం లో ప్రతి సంఘ సభ్యురాలికి కావలసిన ఋణాలు, ఋణ వినియోగం మొదలగు వివరాల తో ముందస్తుగా వారి నుండి తెలుసు కొని.. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఏ అవసరాలకి ఏ నెల లో ఏ రకమైన అప్పుకావాలి మొదలగు వివరాలతో వార్షిక ఋణ మరియు జీవ-నోపాధుల ప్రణాళిక రూపొందించి 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయడం జరుగుతున్నదని.. అలాగే ప్రతి సంఘ సభ్యురాలిని లక్షాది కారి లేదా మిలియనీర్ గా చేసే లక్ష్యం తో సంఘ సభ్యులను మహిళా వ్యాపార వేత్తలుగా రూపుదిద్ద డానికి (పిఎంఎఫ ఎంఇ, పి ఎం ఇ జి పి ముద్ర ఉన్నతి, బ్యాంకు ఋణాలు మంజూరు చేయించి అలాగే వారికి సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచే శిక్షణ ఇచ్చి తద్వారా అధిక ఆదాయం గడించే లా వారితో పాటు అదనంగా కనీసం మరో వ్యక్తికి లేదా అంత కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో వెలుగు సంస్థ కృషి చేస్తోందని తెలియజేసారు. 2025-25 ఆర్థిక సంవత్సరం లో ఒక్క తిరుపతి జిల్లా లోనే సెర్ప్ వార్షిక ఋణ ప్రణాళిక ద్వారా సుమారు రూ 3200 కోట్లకు పైగా మహిళా సంఘ సభ్యులు వివిధ రుణాలు తీసుకొంటున్నారని.. ఈరుణాలన్ని సద్వినియోగం అయ్యేలా చూసి తద్వారా వారి ఆదాయం పెరిగేలా చూడడానికి సిబ్బంది ప్రత్యేక కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక , ఉద్యాన వన , పరిశ్రమలు, చేనేత, హ్యాండీ క్రాఫ్ట్స్ వంటి శాఖల అనుసంధానం తో, బ్యాంకు వారి సహకారం తో జీవ-నోపాదుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని డి ఆర్ డి ఏ పీడీ కి సెర్ప్ సీఈఓ గారు సూచించారు. మండలం వారీగా బ్యాంకు మేనేజర్లు, అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులు, సెర్ప్ సిబ్బంది తో కన్వెర్జెన్సీ సమావేశాలు నిర్వహించి మహిళా సంఘ సభ్యుల జీవ-నోపాదుల పెంపునకు మరియు మహిళా ఎంటర్ప్రెన్యూర్లను ప్రోత్సహించేలా చూడాలన్నారు.జీవనోపాదుల కార్యక్రమాలను విజయంతంగా అమలు చేయుటకు సిబ్బంది( సీసీ, ఏపీఎం, డీపీఎం లు) మరింత చొరవ చూపి మనస్సు పెట్టి విధులు నిర్వహించాలని కోరారు. అలాగే ఈ సమీక్షా సమావేశంలో పీడీ డి ఆర్ డి ఏ శోభన్ బాబు, అడిషనల్ పి. డి ప్రభావతి జిల్లా లోని సెర్ప్ డి పి ఎం లు, ఏపీఎం లు, సీసీలు పాల్గొన్నారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 సెప్టెంబర్2025


# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

# రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.

**నేటి సాక్షి వికారాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు పైన కే సి ఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ఆదేశాల మేరకు నల్ల వస్త్రాలు ధరించి బీ సి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ. ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ బి జె ఆర్ చౌరస్తా మీదుగా ఎన్ టీ ఆర్ చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన కెసిఆర్ మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశిదారు మద్యం రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 2 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈరోజు మధ్యాహ్నం అక్రమ మద్యం (దేశీ దారు) రవాణా చేస్తున్న ఇద్దరిని, ఇందులో పాత్ర పోషించిన మరొకరిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ .తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్ర నుండి కాగజ్‌నగర్‌కు అక్రమ మద్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందిన వెంటనే టాస్క్ ఫోర్స్ బృందం తక్షణమే స్పందించి, కాగజ్ నగర్ బస్ స్టాండ్ ప్రాంతంలో, కారును (MH34AA1706) తనిఖీ చేయగా, ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్ చేసి ఉంచిన 1,050 సీసాల (ప్రతి సీసా 90 మిల్లీ లీటర్లు) దేశీదారు మద్యం బయటపడింది. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ. 63,000 ఉంటుందని తెలిపారు 1. విశాల్, నివాసం.చంద్రపూర్.మహారాష్ట్ర 2. దినేష్ మిత్ర, నివాసం.మహారాష్ట్ర ప్రాథమిక విచారణలో, ఈ ఇద్దరు నిందితులు కాగజ్‌నగర్‌కు చెందిన జె. శ్రీకాంత్ అనే వ్యక్తికి మద్యం సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ముగ్గురినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ



ఘటనపై కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ ఆపరేషన్‌లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కానిస్టేబుల్స్ రమేష్, దేవేందర్ పాల్గొన్నారు. జిల్లాలో అక్రమ కార్యకలాపాలు, మద్యం రవాణా లేదా విక్రయాలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమ చర్యల్లో ఎవరైనా పాల్గొంటే వారిని ఏ మాత్రం ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా, ప్రజలు ఇటువంటి అక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా ఇలాంటి సమాచారం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# పురుగుమందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



- ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగుమందుల దుకాణాలు మరియు వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవలి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఎరువులు, పురుగుమందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ సంబంధించిన పత్రాలు, బిల్లులు మరియు స్టాక్ రిజిస్టర్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో పోలీస్ మరియు వ్యవసాయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. అవసరమైనంత స్టాక్ ఉన్నప్పటికీ రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ ఎరువుల కృత్రిమ కొరత సృష్టించరాదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్ ప్రకారమే గోదాములు/దుకాణాల్లో ఎరువులు ఉండాలన్నారు. అలాగే, స్టాక్ వివరాలను రైతులకు అర్థమయ్యే రీతిలో నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తదిఖీలలో జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసుపు తోటల పరిశీలన



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని ఆలూరు, భూపతిపూర్ గ్రామంలోని పసుపు తోటలను మంగళవారం జగిత్యాల ఉద్యాన అధికారి కె. స్వాతి పరిశీలించారు. ప్రస్తుతం అధిక వర్షాల వల్ల తోటల్లో నిలిచిన నీటిని కాలువలు చేసి బయటకు పారద్రోలాలని సూచించారు. దుంప కుళ్ళు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లేదా మెటలాక్సీల్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కల్పి పిచికారీ చేయాలన్నారు. మొక్కలు త్వరగా కోలుకోవడానికి 19,-19-,19. 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కల్పి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ఉద్యాన విస్తరణ అధికారి వంశీ, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన అధికారులు



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాల పరిసరాలను ఎంపిడివో చిరంజీవి, ఎంఈవో శ్రీపతి రాఘవులు మంగళవారం పరిశీలించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో పాఠశాల ఆవరణలోకి నీరు చేరి బురద అవుతుందని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి అధికారులకు వివరించారు.గ్రామంలో నుంచి పాఠశాల మైదానంలోకి వర్షపు నీరు వచ్చి. నిలుస్తోందని చెప్పారు. పాఠశాల ఆవరణలో తహసీల్దార్ మొక్కలు నాటి, పరిశుభ్రత పనులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను ఎంఈవో పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.

# ఘనంగా విఘ్నేశ్వరుడి నిమజ్జనం



**నేటిసాక్షి, వెల్గటూర్ జగిత్యాల :** జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో భజరంగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు ఐదు రాత్రులు పూర్తి అయిన తరువాతి రోజున శాస్త బద్ధంగా,మేళా తాళాల మధ్య ఘనంగా ,పెద్ద వాగులో నిమజ్జనం చేశారు.ఇట్టి కార్యక్రమంలో సౌమిత్, రవి, రాజేష్, ప్రవీణ్, రోహిత్, విష్ణువర్ధన్, అభిషేక్, అబిజిత్, అభినయ్, అజయ్, అఖిల్, అతిష్ పాల్గొన్నారు.

# గన్నేరువరం మండలం లో రైతులకు యూరియా కష్టాలు



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** మండల పరిధిలోని జంగాపల్లి, హన్మాజిపల్లి, గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సఘానికి యూరియా వచ్చిందని సమాచారం అందుకున్న రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎరువుల దుకాణం ముందు యూరియా కోసం పడి కాపులు కాచారు. నిర్వాహకులు టోకెన్లు ఇచ్చి ఆ తర్వాత యూరియా పంపిణీ చేస్తామని తెలుపడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లైన్లో నిలబడిన ప్రతి రైతుకు ఒక్క బస్తా అయినా ఇవ్వాలని పట్టు బట్టారు.ఏవో కిరణ్మయి రైతులకు నచ్చ చెప్పారు. ఈరోజు టోకెన్లు ఇచ్చిన తర్వాత ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారని, హనుమాజి పల్లి గ్రామస్తులు జంగాపల్లి ఎక్స్ రోడ్ వద్ద మండల కేంద్రానికి వెళుతున్న ఎరువుల లారీనీ రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు. తమ గ్రామానికి యూరియా రావడంలేదని ఆందోళన చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను శాంతింప చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సి.రామచంద్రారెడ్డి మృతి బాధాకరం.

**సి.రామచంద్రారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** చంద్రగిరి మండలం పరిధిలోని రెడ్డివారిపల్లి పంచాయతీ దిగువ రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గోవిందధామం స్థలదాత సి.రామచంద్రారెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని . స్థానిక నాయకులతో కలిసి సి.రామచంద్రారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనండి

**బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు.సొల్లు అజయ్ వర్మ**



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నేడు బుధవారం రోజున రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు గారి పర్యటనలో భాగంగా గన్నేరువరం మండలం లోని గుండ్లపల్లి టోల్గేట్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి స్వాగతం కార్యక్రమానికి గన్నేరువరం మండల బిజెపి నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు ఉదయం 9 గంటల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సొల్లు అజయ్ వర్మ తెలిపారు. అనంతరం కరీంనగర్ జిల్లా భూత్ కమిటీ సమ్మేళనం కలదు. భూతు సమ్మేళనానికి భూత్ అధ్యక్షుడు ,భూత్ కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ తప్పనిసరిగా హాజరు కాగలరు.స్థలము:: కొండ సత్య లక్ష్మి గార్డెన్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారికి బిఆర్ఎస్ పార్టీ వినతి



**నేటి సాక్షి నారాయణపేట, సెప్టెంబర్ 2 :** మరికల్ మండలం బిఆర్ఎస్ నాయకులు మండలం లో యూరియా కొరతను తీర్చేలా చర్యలు తీసుకోవాలి అని మరికల్ మండల మరికల్ మండల మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ గారికి మండలం లోని యూరియా కొరతకు చర్యలు తీసుకొని రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలి అని లేని యెడల బి ఆర్ ఎస్ నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున రైతులతో మండల కంప్లెక్స్ ను ముట్టడిస్తామని హేచ్చరించారు. రాజేందర్ రెడ్డి, హుస్సేన్, రాఘవేంద్ర, కార్తీక్, రాజు మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేష్ ని దర్శించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 02:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల బాలాపూర్ లో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మత్స్య సహకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి ముదిరాజ్ గారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం గడ్డి అన్నారం మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని వారిని కమిటీ సభ్యులతో కలిసి సత్కరించడం జరిగింది. అనంతరం బడంగ్ పేట్, అల్మాస్ గూడ లోని గణేశులు దర్శించుకోవడం జరిగింది.

# అపర భగీరథులు వైస్సార్ రాజశేఖర్ రెడ్డి

- స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘన నివాళు లు
- రోగులకు పళ్ళు పంపిణీ - గాదె యువసేన



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** ప్రజలు ఎప్పటికీ మరవని అపర భగీరథులు దివంగత వైస్సార్ రాజశేఖర్ రెడ్డి అని దేగల రవి అన్నారు.బాపట్ల జిల్లా,బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని వైస్సార్ ఐలాండ్ సెంటర్ నందు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని గాదె యువసేన ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,తదుపరి ఎంపీడీవో కార్యాలయము, జి . యన్ పాలెం,పరిశ వారిపాలెం,దేగల వారిపాలెం గ్రామాలలో ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తదనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు బాలింతలకు మరియు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.తదుపరి వారు మాట్లాడుతూ పాలనకు మానవీయతను జోడించిన పెద్దాయన ప్రజల సంక్షేమం కోసం చివర శ్వాస వరకు పనిచేసిన మహనీయుడు రాజకీయ నాయకుడిలా కాకుండా రాముడిలా పాలించిన దేవుడు తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసి రాజకీయాలలో విశ్వసనీయతకి విలువలు అద్ది రాజసానికి బాటలు వేసిన పెద్దాయన వైయస్సార్ అని ఆయన కొని ఆడారు. అదేవిధంగా ప్రజలలో పలు సంక్షేమ కార్యక్ర మాలు సేవలు అందించి, ప్రజల హృదయాల్లో చెరుగని ముద్ర వేసుకున్న ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి,దోమ శ్రీనివాసు రెడ్డి,పులుగు సుబ్బారెడ్డి, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, అభిరామ్ రెడ్డి,గోవతోటి అజయ్,పరిశుద్ధ రావు, పులుగు గోపిరెడ్డి, పులి నాగేశ్వరరావు,కుంచల రాజశేఖర్ రెడ్డి పేరం వెంకటేశ్వర్ల రెడ్డి మరియు గాదె యువసేన పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో శక్తి యాప్ అవసరం



- శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (చీరాల) :** అత్యవసర సమయంలో శక్తి యాప్ అవసరం అని ఎస్సై జనార్ధన్ అన్నారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో చీరాల మండలం ఈపురుపాలెం రైల్వే స్టేషన్ సమీపం లో గల తేజా స్కూల్ నందు మంగళవారం విద్యార్థిని విద్యార్థుల కోసం చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు మరియు ఈపురుపాలెం ఎస్సై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఈపురుపాలెం ఎస్సై తో కలిసి చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ హరి బాబు మరియు కానిస్టేబుల్ కే సుబ్బారావు , సునీత మరియు ధనలక్ష్మి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈపురుపాలెం ఎస్సై మరియు శక్తి బృందం ఎస్సై ఏ హరిబాబు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తిటీం ఎస్ ఐ ఎ హరి బాబు , కే సుబ్బారావు , తేజ స్కూల్ ప్రిన్సిపల్ సార్ మరియు ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొనడం జరిగినది.

# మెస్ కాస్మోటిక్ చార్జీలు తక్షణమే పెంచాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఇంచార్జ్ అధ్యక్షులు రవికుమార్ డిమాండ్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (కర్లపాలెం) :** బీసీ వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు అవసరాలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇంఛార్జి అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. కర్లపాలెం మండల కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బీసీ వసతి గృహాలకు తక్షణమే శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పోటీ పరీక్షలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న ఫీజు సడలింపు నిబంధనలకు అనుగుణంగా బీసీ విద్యార్థులకు కూడా ఫీజు సడలింపు ఇవ్వాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని వసతిగృహాలు సమస్యలకు కేరాఫ్గా నిలవడానికి నిర్లక్ష్యమే కారణంగా అద్దం పడుతోందన్నారు. ఇరుకు గదులు, అధ్వానంగా మరుగుదొడ్లు.. తలుపులు, రక్షణ గోడలేని భవనాలు.. తాగునీటి కొరత వంటి సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. ఈ వర్షాలకు చలి తీవ్రత, దోమల బెడదతో అల్లాడుతున్నారని ఆయన వివరించారు. అధికారులు, పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యల్లావుల సురేష్, నాయకులు స్వర్ణ శ్రీనివాసరావు, పులిమి చంద్రశేఖర్, భీమవరపు నాని తదితరులు పాల్గొన్నారు.

# బర్లీ రైతుల ఖాతాల్లో నగదు జమ



- రైతన్నలకు భరోసా సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** సంక్షోభంలో చిక్కుకున్న నల్లబర్లీ పొగాకు రైతు కుటుంబాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగులు నింపారని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బర్లీ రైతులకు తొలి విడతగా రూ. 22 కోట్లను నేరుగా కర్షకుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. బర్లీ రైతు శ్రేయస్సును కాంక్షించి, రైతులకు వెన్ను దున్నుగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి అచ్చెన్న కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు పక్షపాతిగా రైతు కష్టాల్లో ఉన్న సమయంలో అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు బాసటగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. పంట చేతికొచ్చాక పొగాకు కంపెనీలు కొనుగోలు చేయడంలో తాత్సారం చేసి ముఖం చాటేయడంతో రైతు కుటుంబాల్లో తీవ్ర అలజడి నెలకొందని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆసమయం లో ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగిందే తడువుగా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుందన్నారు. మనో వేదనతో కుంగిపోతున్న రైతుల్లో ప్రభుత్వ నిర్ణయంతో ఆనందం వెల్లి విరిసిందన్నారు. కూటమి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా మార్క్ఫెడ్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బర్లి కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతు చరిత్రను తిరగరాసిందన్నారు. బాపట్ల, ప్రకాశం, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 46 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి శరవేగంగా కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అన్నదాతలకు కొండంత అండగా నిలిచి, ఆత్మస్థైర్యం కోల్పోకుండా నిలబెట్టేందుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కిచ్చేందుకు బర్లీ రైతులకు నగదు విడుదల చేసి ఖాతాలో జమ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. రైతు కుటుంబాల్లో ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 సెప్టెంబర్2025


# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన...
- సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఏఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ, సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందానికి ప్రజలు అనేక సమస్యలను తీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధిదీపాలు లేక ప్రజల అల్లాడిపోతున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. అరులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వర రావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



- ఉమ్మడి జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు
- రాష్ట్ర అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ సహకారం మరువలేనిది
- బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** వెండితెరపై పవర్ స్టార్ రాజకీయాల్లో పీపుల్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ నిర్వహించారు. బాపట్ల పట్టణంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ అందరికీ సీట్లు పంచారు. అనంతరం బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ లో ప్రారంభించారు. 55 మంది పైగా పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూబీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ముందుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని 55 మందికి పైగా రక్తదానం చేయటం చాలా సంతోషదాయకమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. విన్నకోట సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆ భగవంతుడు ఆయనకు ఆ శక్తినివ్వాలని ఆయన ఆకాంక్షించారు.. పవర్ స్టార్ జనసేన ని డిప్యూటీ సీఎం... ఇది పవన్ కళ్యాణ్ సాధించిన విజయాలు... ఈ ప్రయాణం వెనుక అకుంఠిత దీక్ష వీరోచిత పోరాటం ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలు అందుకే పవన్ కళ్యాణ్ గుండెల్లో పెట్టుకొని కోట్లాదిమంది అభిమానులు ఉన్నారు.. అన్న చిరంజీవి చూపిన బాటలోనే (సినిమా) పవన్ ఎదుగుతూ రాజకీయాల్లోనూ తనదైన విలక్షణతను చాటుకున్నారు. సెప్టెంబర్ 2 తన 54వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు నా చేత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి రక్తాన శిబిరాన్ని ప్రారంభించిన విన్నకోట సురేష్ కు అభినందనలు తెలిపారు. అభిమానులు జనసైనికులు సినీ రాజకీయ ప్రముఖులు ఎందరో శుభాకాంక్షలు తెలియజేశారు. అడుగడుగునా సామాన్యుడి పక్షం అణువణువునా సామాజిక స్పృహ, మాటల్లో పదును చేతల్లో చేవ... జన సైన్యానికి ధైర్యం.. మాటలకు కట్టుబడే తత్వం రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు కార్యకర్తలు ప్రజలు దీవెనలతో మీరు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఎన్నో విజయ శిఖరాలను అందుకోవాలని పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో మీ సహకారం మరువలేనివని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన సైనికులు పవన్ కళ్యాణ్ వీర అభిమానులు, విన్నకోట సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో సి.బి.ఐ కి కేసు అప్పగించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపు మేరకు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కొప్పుల.ఈశ్వర్ ఆదేశానుసారం పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో బి.ఆర్.ఎస్ పార్టీమండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా మరియు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో కే.సీ.ఆర్ గురించి విషపు బీజాలు నాటే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం విఫలమైందని మాట్లాడడం సరికాదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్ లు, 231 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్లు, 141 టీఎంసీల స్టోరేజీ, 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల నీటి ఉపయోగం, ఇంత పెద్ద ప్రాజెక్టులో 100 పిల్లర్లలో కేవలం 3 పిల్లర్లు కుంగడాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, కమిషన్ల పేరుతో మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, 2సంవత్సరాల కాలంలో కనీసం కృంగిన పిల్లర్లను బాగుచేసే చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# వరద వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



మంత్రి వివేక్ వెంకటస్వామి.


**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాలు దెబ్బతిన్న రైతులను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి ప్రత్యక్షంగా పరామర్శించారు. వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను శ్రద్ధగా విని వారి బాధను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నష్టపోయిన ప్రతి ఎకరా పంటను పరిశీలించారు. పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. రైతుల జీవ-నోపాధి కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని మంత్రి గారు పునరుద్ఘాటించారు. అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి గారు రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మరియు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# పూజ కార్యక్రమం లో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎస్పీ



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు విజయవంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి కావడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతైన నదులు, చెరువుల్లోకి వెళ్ళవద్దని సూచించారు. యువత మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రత్యేకంగా తెలిపినారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో ఈ వేడుకలు ఎంతగానో సహాయపడ్డాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సరోజా , ఆర్ఐ అంజాత్ పాషా , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 42% శాతం రిజర్వేషన్ బీసీలకు న్యాయం జరుగుతుంది



**నేటి సాక్షి జిన్నారం :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో42% శాతం బీసీ రిజర్వేషన్ పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్కు, రాష్ట్రపతి కి పంపించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్ ప్రకారం బీసీలకు న్యాయం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీ వర్గాల హక్కుల కోసం పోరాడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పోరాటం ఫలించి, 42% రిజర్వేషన్ సాధ్యమైందని తెలిపారు. ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు కలిసి స్వీట్లు పంచిపెట్టి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణ మండలంలో రాజకీయ శిక్షణ తరగతులు కరపత్రం విడుదల



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2 :** బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కృష్ణ మండలంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాజకీయ శిక్షణ తరగతులు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేయడం ఈ కార్యక్రమాని ఉద్దేశించి బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ మాట్లాడుతూ ఆదివారం జరగబోయే రాజకీయ శిక్షణ తరగతులకు కృష్ణ మండలం నుండి అనేకమంది నాయకులు మరియు బహుజన వాదం తెలిసిన ప్రతి ఒక్కరు కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య మాట్లాడుతూ బహుజన వాదం తెలిసిన ప్రతి ఒక్కరు కూడా ఇంక లోతైన విశ్లేషణ చేయడానికి ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతావని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మక్తల్ అసెంబ్లీ కోశాధికారి నేరటి మల్లికార్జున్ కృష్ణ మండల అధ్యక్షుడు చేగుంట మారెప్ప మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ మక్తల్ మండల అధ్యక్షులు భీమేష్ చేగుంట బసవరాజ్ వెంకటేష్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

- సిబిఐ విచారణను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్2 :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణలను ఆదేశించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కోసం ముగ్గురు కలిసి కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు కాళేశ్వరం ప్రాజెక్టును మూసి వేయడంతో గోదావరి నీళ్లను ఆంధ్ర ప్రాంతానికి తరలించకపోవడానికి ఈ తతంగమంతా నడుస్తుందని వారన్నారు ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం వెంబడే ఉపసంహరించుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు అనంతరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు వినపత్రాన్ని అందజేశారు అంతకుముందు స్థానిక మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్దకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి శ్రీనివాస్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి నరసింహా యాదవ్ బోయ లక్ష్మన్ వసంత్ గౌడ్ నారాయణరెడ్డివెంకటయ్య గౌడ్ వసంత్ గౌడు లక్ష్మణ్ మాజీ ఎంపిటిసిలు అసిరెడ్డి వెంకటయ్య నర్సిరెడ్డి గుడిగండ్ల తిరుపతయ్య మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ మంతన్గోడు ఆశప్ప సుదర్శన్ గౌడ్ చందాపూర్అశోక్ గౌడు జుట్లశంకర్ జుట్ల సాగర్ రఘు పూజారి కురుమయ్య సిద్దు శ్రవణ్ కుమార్ శివారెడ్డి వన్యకారి రాజు అశోక్ శ్రీధర్ భాష బాలప్ప తిరుమలేష్ గౌడ్ సిద్దు మనన్ కురువ భూత్పూర్ నరసింహులు తిరుమలేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పరిశీలన

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని ప్రధాన రహదారులు జడ్చర్ల–కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి, రోడ్డు విస్తరణ కోసం చేసిన గుర్తు లను (మార్క్) ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పలువురు భవన యజమానులను నష్టపరిహారం సొమ్ము అందిందా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం సొమ్ము దక్కిన యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనము కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ, నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు, మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రూ.33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో రూ.6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. వారి వెంట తహశీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఇండ్ల సర్వేకు వచ్చిన జోలి శాఖ ఏడి, అధికారులు

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గాంధీనగర్ ఇండ్లకు రిజిస్ట్రేషన్ సభ్యత్వం చేసి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలితంగా జౌళి శాఖ ఏడి బాబురావు వారి బృందం ఈరోజు గాంధీనగర్ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ,టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సింహ, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ మాట్లాడుతునారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడింది అందులో దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారు గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరఫున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుదున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు నారాయణపేట పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు గాంధీనగర్ కు చెందిన చేనేత కార్మికులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వ అధికారులకు విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ నరసింహులు, నాగేందర్, సచిన్ అంబర్నాథ్ , అశోక్, చంద్రకాంత్, సుదర్శన్, గోపి, బాలాజీ, మల్లేష్ నందు, అంబదాస్ , వెంకట్రావు, ప్రవీణ్ శంకర్, నాగేందర్, మహాదేవ్, నర్సిరెడ్డి, బాలాజీ, బలరాం, రామకృష్ణ, నరేష్, రమేష్, అమర్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

కమిషనర్ ఎన్.మౌర్య

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం పై హెల్త్ అధికారులు, పన్నుల వసూళ్ళు పై రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలు తదితరాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా , నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం కొంత వరకు మెరుగ్గా ఉన్నా, చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని అన్నారు. అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు లేకుండా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో అన్ని పనులను పరిశీలించాలని అన్నారు. ఎవరైనా వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి. ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలంలోని యం నాన్ పల్లి, గన్ముక్ల ,మాత్రోని పల్లి గ్రామాలను మంగళవారం పరిశీలించారు. పంట నష్టపోయిన ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పంట యజమానితో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నారు. ఎంత నష్టపోయింది. ఎన్ని ఎకరాలు వేశారు వివరాలు రాసుకుంటున్నారు. నష్టపోయిన రైతుల పాస్ బుక్ ఆధార్ కార్డు అకౌంట్ బుక్ అక్కడే తీసుకుంటున్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌని శ్రీనివాస్ %వఞ%. ఎంపీటీసీ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని మండల ఏవో నవీన్ కుమార్ గారికి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఏవో నవీన్ కుమార్ ఏఈఓ రైతులు గౌని హమ్మన్న బోయ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

పదివేల రూపాయల నగదును బాధితుడికి అందజేస్తున్న గాదె వెంకటేశ్వర్లు, విన్నకోట సురేష్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ నందు జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం బాపట్ల పట్టణంలోని 33 వ వార్డు లో నివాసం ఉంటున్న సాల్మేల్ అనే వ్యక్తికి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసింది వెంటనే జనసేన పార్టీ నాయకులు అఖండ ఫౌండేషన్ అధినేత విన్నకోట సురేష్ హృదయం చెల్లించి వెంటనే బాధితుడుకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకొని వెంటనే ఆ నగదు బాధితుడికి జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన నాయకులు గాదె వెంకటేశ్వర్లు చేతుల మీదగా బాధితుడికి 10,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జననేత జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలే కాకుండా, ఆపదలో ఉన్నవారికి సేవ చేయడం విన్నకోట సురేష్ ఆలోచన చేయడం చాలా సంతోషదాయకమని గాదె వెంకటేశ్వర్లు అన్నారు. జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకు బాధితులకు అండగా నిరుస్తుందని అదేవిధంగా కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితం దక్కే విధంగా జనసేన పార్టీ పనిచేస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,తులసి కుమారి ,అవినాష్ నాయుడు, కృష్ణ ,చిలకల సురేంద్ర జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రోడ్ లో ఘనంగా అన్నదానం





**నేటిసాక్షి నారాయణపేట, సెప్టెంబర్ 2 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పటేల్ రోడ్ కమిటీ సభ్యులు వినాయకుని వద్ద మంగళవారం ఆరవ రోజు పూజా కార్యక్రమం, అన్నదానం ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తి, ఐక్యత, సేవలతో సాగిన ఈ కార్యక్రమానికి కాలిని ప్రజలు పటేల్ రోడ్డు యూత్ ఆధ్వర్యంలో అందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
3 సెప్టెంబర్2025


# పోలీస్ పహార మధ్య యూరియా బస్తాల పంపిణీ

- భారీగా తరలివచ్చిన మహిళా రైతులు
- యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో మంగళవారం రోజున స్థానిక పోలీసుల మధ్య యూరియా పంపిణీ చేశారు, పెంచికలపేట, పి ఏ సి ఎస్ పరిధిలోని గ్రామాలైన ,పెంచికలపేట ,నీరుకుల్ల ,కా మారం ,హౌస్ బజ్గార్ ,కటాక్షపూర్ ,గ్రామాల రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు పంట పొలాలలో యూరియా వేసే సమయం దాటు చుండడంతో రైతులు నష్ట పోతున్నామని పంటలు పండక పోతే పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో ఎంతో నష్టపోయి అప్పుల పాలు అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు రైతులు వాపోతున్నారు ప్రభుత్వం రైతుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని పంటలకు వేసుకునే యూరియాను తెప్పించి సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు పెంచికలపేట పి ఏ సి ఎస్ గోదాం కు 400 బస్తాలు వస్తే రైతులు సుమారుగా 600 పైగా క్యూ లైన్ లో వేచి ఉన్నారు ఉదయం 3 గంటల నుండి వేచి చూసిన రైతులకు కూడా యూరియా అంద లేక పోయింది రైతులందరూ ఒకేసారి రావడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ లైన్ లో వచ్చిన రైతులకు యూరియా బస్తాలు ఇప్పించారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన సిబ్బందితో అక్కడే వేచి ఉండి రైతులందరికీ యూరియా బస్తాలు తీసుక పోయి విధంగా ఏర్పాట్లు చేశారు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా రైతులకు అవ సర.మాయే ఎరువులను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు తీర్చాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్ర



## బిఆర్ఎస్ పార్టీ నిరసన

**నేటిసాక్షి, వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలకి కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క కేసును సి.బి.ఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపు మేరకు తెలంగాణ మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశానుసారం ఈ రోజు వెల్గటూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా మరియు నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో కే.సీ.ఆర్ గురించి విషపు బీజాలు నాటే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం విఫలమైందని మాట్లాడడం సరికాదని,కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే మూడు బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,21 పంప్ హౌస్ లు,231 కిలోమీటర్ల సొరంగాలు,1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్లు,141 టీఎంసీల స్టోరేజీ,530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం,240 టీఎంసీల నీటి ఉపయోగం,ఇంత పెద్ద ప్రాజెక్టులో 100 పిల్లర్లలో కేవలం 3 పిల్లర్లు కుంగడాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, కమిషన్ల పేరుతో కే.సీ.ఆర్ గారిని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,2సంవత్సరాల కాలంలో కనీసం కృంగిన పిల్లర్లను బాగుచేసే చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు అని మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామ్ చందర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి,జూపాక కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,రంగు తిరుపతి,మూగల సత్యం,కొప్పుల సురేష్,ముల్కల గంగారాం,గుండ జగదీశ్వర్,పెద్దూరి భరత్,బందెల రాజేష్,మెరుగు అశోక్,ధ్యావనపల్లి శివరాజం,ఇప్ప లావణ్య,బందెల నరసయ్య,ఎర్రోళ్ల మహేష్,కనపర్తి సుధాకర్ రావు,గాగి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,అనుమాల తిరుపతి,కొత్త హరీష్,పరిష కోటయ్య,పీతంబర్రావు,భోగి రాజయ్య,మోత్కూరు శేఖర్, ధ్యావన పెల్లి ఎల్లయ్య, మూగల భాను,శశి,సంతపురి లక్ష్మణ్, మాధవరెడ్డి,కొర్రి గంగయ్య,ేషక్ దస్తగిరి ,కోల సత్యం, కునమల్ల లింగస్వామి, రంగు భూమయ్య,చేపూరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు



**నేటి సాక్షి, రాయికల్ :** మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించడం జరిగింది... యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా, నిరుపేదల ఆశాజ్యోతిగా పేరుగాంచిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ఇటిక్యాల లో జరుపుకుంటాము అని తెలియజేస్తూ వై.ఎస్.ఆర్. తన పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాన్ని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చారు. అదే విధంగా, ఆయన చేపట్టిన పాదయాత్ర, ప్రజల సమస్యలను దగ్గరి నుండి తెలుసుకోవడం వంటివి ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయి. ఆయన ఆకస్మిక మరణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక శూన్యతను సృష్టించింది. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, ప్రజల సంక్షేమం కోసం ఆయన పడిన తపన ఇప్పటికీ ప్రజల గుండెల్లో వారు నిల్చిపోయారు. అని మాట్లాడారు.. ఇట్టి కార్యక్రమం లో ఆదిరెడ్డి, అంజిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, నారాయణ రెడ్డి, విష్ణు, రాజారెడ్డి, స్వామి, సాయగౌడ్,, పుల్లూరి రాజు, కాటిపిల్ల గంగారెడ్డి,రంజిత్, రాజేందర్ గౌడ్, రాంరెడ్డి, శ్రీధర్, గంగరాజాం తదితరులు పాల్గొన్నారు

# ధన్వాడలో బిఆర్ఎస్ రాస్తారోకో



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 2 :** పేట జిల్లాలోని జిల్లాలోని ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలి నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు అని దీనికి జవాబు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమములో ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %వీ%.వెంకట్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు డీ.సుధీర్ కుమార్ రావు,ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,బీసి సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్,పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్,గోటూర్ మాజీ నారాయణ రెడ్డి,తాండా మాజీ సర్పంచ్ పూర్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ భగవంత్ రెడ్డి,హొన్మన్పల్లి నాగిరెడ్డి,గోటూర్ బాలరాజు,మందిపల్లి మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ రెడ్డి,కొంద్రోనిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ గున్ముకుల పట్టణ అధ్యక్షులు రమేష్,బీఆర్ఎస్ య-ువజన మండల అధ్యక్షులు సునిల్ రెడ్డి, అలుగు మీది శివా,ఇర్ఫాన్, వసీం,వెంకటేష్,కుర్వ నవీన్,ఆరిఫ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్య కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

## డి ఎం హెచ్ ఓ ఎస్ విజయమ్మ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** జిల్లా లో సంతాన సాఫల్య కేంద్రాలు( ఫెర్టిలిటీ సెంటర్స్) ప్రభుత్వ అనుమతి లేకుండా నడపరాదని, సంతాన సాఫల్య కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. నిబంధనలు పాటించని తగు చర్యలు తీసుకుంటామని, ఐ వి ఎఫ్ సెంటర్ సెంటర్లపై లకు సంబంధించిన రిపోర్టులు నిర్వహించాలని, రికార్డులు, సక్రమంగా గ్రామీణ ఐ యు ఐలు ప్రాంతాలలో నడపబడుతున్న ఆస్పత్రులు, క్లినిక్లలో గైనకాలజిస్ట్ నిర్వహించినట్లయితే సదరు సెంటర్లు ఏ ఆర్ టి యాక్ట్ లో లెవెల్ 1 గా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, అలా చేయించు కొని ఎడల ఫెర్టిలిటీ కేంద్రం సేవలు అని నేమ్ బోర్డ్ ప్రదర్శించరాదని, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడుపుతున్న ఫెర్టిలిటీ సెంటర్ లపై ఏ ఆర్ టి, సరోగసి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలానే అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో, క్లినిక్లు, నర్సింగ్ హెరీమ్ లో, ల్యాబ్ లు, ఐవిఎఫ్, సరోగసి సెంటర్లు యజమానులు కచ్చితంగా వారి వద్ద అందించే వైద్యానికి సంబంధించిన ధరల పట్టికలను ప్రదర్శించాలని తెలియజేయడం జరిగింది.

# గణపయ్య పూజల్లో వనం లక్ష్మీకాంత్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల మండల పరిధి కౌకుంట్ల గ్రామంలో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరుడి పూజల్లో యువ నాయకుడు వనం లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు బి.నాగేశ్వర్ రెడ్డి, సాయిరాం గౌడ్ , దశరథ, సుధాకర్ గౌడ్, శేఖర్, వెంకటేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, రత్నం, కరంజి, గ్రామస్తులు శ్రీ సాయిగణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

## గోపులారం గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనం



**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ శంకర్పల్లి మండలం గోపులారం గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిష్టించిన గణేష్ మండపం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడికి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా పొడవు శ్రీనివాస్ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా స్వామి వివేకానంద యూత్ సభ్యులపై మరియు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ పూజ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ బన్నీ ప్రశాంత్ చంద్రయ్య మానయ్య యాదయ్య నరసింహ నాగేష్ సంజీవ రాఘవేందర్ సురేందర్ హరి శంకర్ శ్రీకాంత్ సాయికుమార్ గ్రామ పెద్దలు గ్రామ చిన్నలు తదితరులు పాల్గొన్నారు.